
ఆంధ్రజ్యోతి
****
ANDHRAJYOTHY



నల్లగొండ

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.135	200	225
సూర్యాపేట	రూ.130	200	210
నల్లగొండ	రూ.125	195	210

ఉష్ణోగ్రత గరిష్ఠం 32.0 । కనిష్ఠం 20.4

ఓ రైతుకు చెందిన ఎనిమిది గుంటల భూమి సర్వే చేసేందుకు సర్వేయర్ రూ.15వేల లంచం డిమాండ్ చేయగా, కాళ్లావేళ్లా పడి బతిమాలితే రూ.12వేల లంచం తీసుకొని సర్వే చేసేందుకు అంగీకారించాడు. ఆ డబ్బు ముందే ఇవ్వాలని డిమాండ్‌తో విసిగిన సదరు భూయజమాని చివరికి అవినీతి నిరోధకశాఖను ఆశ్రయించి లంచం డబ్బులిస్తూ అతడిని పట్టించిన ఘటన శుక్రవారం చర్చనీయాంశమైంది. మర్రిగూడ మండల ఔట్‌సోర్స్ సర్వేయర్ ఎల్.రవి రూ.12వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడగా, జిల్లాలో ల్యాండ్ సర్వేయర్ల అడ్డగోలు ముడుపుల దందా మరోమారు చర్చనీయాంశమైంది.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)



సర్వేకు పైసా వసూల్

- భారీగా లంచాల డిమాండ్
- ఎనిమిది గుంటల భూమికి రూ.12వేల లంచం
- ఏసీబీకి చిక్కిన సర్వేయర్
- తాజా ఉదంతంతో వెలుగులోకి ముడుపుల ముచ్చట్లు
- అడ్డగోలుగా హద్దుల నిర్ధారణతో సమస్యలు
- క్షేత్రస్థాయిలో పలు వివాదాలకు కారణం

జిల్లాలో ఎక్కడికి వెళ్లినా, భూముల సర్వే చేయాలంటే భారీగా ముడుపులిచ్చుకోవాల్సిన పరిస్థితి కొనసాగుతోంది. ఉన్నతస్థాయి అధికారులు, కీలక ప్రజాప్రతినిధులు సూచించినా, క్షేత్రస్థాయిలో మాత్రం లంచం ఇస్తే తప్ప భూములు, స్థలాల సర్వే చేయని పరిస్థితి ఉంది. సర్వేయర్ల కొరత పేరుతో ఔట్‌సోర్స్, కాంట్రాక్ట్ పద్ధతిలో సర్వేయర్లను సర్వేలకు పంపిస్తున్నారని, దీంతో వాళ్లు బాధ్యతారాహితంగా ఎవరికి ముడుపులిస్తే వారికి అనుకూలంగా సరిహద్దులు ఏర్పాటు చేస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. తాజాగా, శుక్రవారం ఏసీబీకి చిక్కిన సర్వేయర్ సైతం అవుట్‌సోర్స్ ఉద్యోగే కావడం గమనార్హం. అప్లికేషన్ సీనియార్టీ, రికార్డులు, నక్షాల ప్రకారం సర్వేకు ఎవరు దరఖాస్తు చేసుకున్నా ఉన్నది ఉన్నట్టు తేల్చాల్సిన సర్వేయర్లు ముడుపులిచ్చివారికి అనుకూలంగా రిపోర్టులిస్తున్న ఘటనలు జిల్లాలో పలుమార్లు వెలుగులోకి వచ్చాయి. ముడుపులిచ్చినవారికి అనుకూలంగా హద్దులు నిర్ణయించిన సందర్భాల్లో భూవివాదాలున్న వారిమధ్య ఘర్షణలు, కొట్లాటలతో పోలీసు కేసుల వరకు వెళ్లిన సంఘటనలూ ఉన్నాయి.

అడ్డగోలుగా సరిహద్దుల నిర్ధారణ

సర్వేయర్లకు ముడుపులిస్తే అనుకూలంగా సరిహద్దులు పెట్టేస్తుండడంతో ఘర్షణలు, గొడవలు జరగడంతో పాటు పరస్పరదాడులు, కేసులు నమోదవుతున్నాయి. సర్వే ఎవరు చేయించినా, దరఖాస్తు ఎవరు పెట్టుకున్నా ఆ భూ మికి నాలుగు దిక్కుల హద్దుల్లో ఉన్నవారికి సైతం నోటీసులిచ్చి, వారి సమక్షంలోనే దరఖాస్తుదారుల భూమిని నిర్ధారించి హద్దులు నిర్ణయించాలి. టీపన్లు, నక్షాలు, రెవెన్యూ రికార్డులతో పాటు సర్వేనెంబర్లు సరిపోల్చుకొని, పక్కాగా ఈ సర్వే చేయాలి. ఈ నిబంధనలేవీ క్షేత్రస్థాయిలో అమలు చేయడం లేదని పలువురు వాపోతున్నారు. మిర్యాలగూడడివిజన్‌లో నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన ఓ గ్రామంలో భూయజమాని సర్వేకు దరఖాస్తు చేసుకోగా, అతడు సుమారు రూ.లక్షవరకు ముడుపులు తీసుకొని హద్దులు నిర్ధారించడంతో అది పెద్దవివాదంగా మారింది. ఒక్కోచోట పలు పర్యాయాలు దరఖాస్తు చేసుకున్నా సర్వే కురాని అధికారులు, ఉద్యోగులు ఇక్కడ మాత్రం సదరు భూయజమాని ఎన్నిసార్లు పిలిస్తే అన్ని పర్యాయాలు సర్వేకు వచ్చి దాయాది భూమి కొనుగోలుచేసిన వారిని ఆక్రమణకు పాల్పడ్డారంటూ నివేదికలు ఇస్తుండడంతో సిబ్బంది ముడుపుల బాగోతం వెలుగుచూసింది.

ముడుపులిస్తేనే సర్వేలు

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా భూముల సర్వే చేయాలంటే ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితి ఉంది. నిబంధనల ప్రకారం మీ-సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకొని, సీనియార్టీ ప్రకారం సర్వేకు రావాలని కోరితే, సిబ్బంది లేరని, డిప్యూటేషన్‌పై వేరే ప్రాంతంలో పనిచేస్తున్నామని తప్పించుకుంటున్నారు. నిబంధనల ప్రకారం సర్వేకు దరఖాస్తు చేసుకున్న 45 రోజుల్లో పని పూర్తిచేయాల్సి ఉండగా, వందలాది దరఖాస్తులు ఏడాది గడిచినా సర్వేకు నోచుకోలేదు. ముడుపులిస్తే మాత్రం ప్రైవేట్ సిబ్బంది సహా భూముల వద్ద వాలి సర్వేచేసి హద్దులు నిర్ధారిస్తున్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా, సాకులతో తప్పించుకోవడమే తప్ప సర్వే మాత్రం చేయడం లేదని పలువురు బాధితులు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. జిల్లాలో ఏడుగుంటల భూమికే రూ.12వేల లంచం తీసుకున్నారంటే లంచాల డిమాండ్ ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తోంది. ఆయకట్టు ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో అయితే సర్వే చేస్తే ఎకరాకు రూ.20వేల వరకు డిమాండ్ చేస్తున్నారని, మిగిలిన చోట్లా ఎకరాకు రూ.10వేలకు మించి ఇవ్వకపోతే సర్వే వ్యవహారం ముందుకు సాగనీయడం లేదని వాపోతున్నారు. నాలుగు ఎకరాలకు మించి సర్వే చేయాలంటే కనీసం రూ.50వేలు చెల్లించకతప్పడం లేదని బాధితులు తెలిపారు.

నార్కట్‌పల్లి మండలం నెమ్మానికి చెందిన ఓ పట్టాదారు ముడుపులివ్వకుండా తన భూమిని సర్వేచేయాలని

- మిగతా 7వ పేజీలో...

పీఏసీఎస్ పాలకవర్గాల

గడువు మరో ఆరు నెలలు పొడిగింపు



పాలకవర్గాల గడువు పొడిగించినందుకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలను సన్మానిస్తున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాల గడువు శుక్రవారంతో ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ గడువును మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 108 సహకార సంఘాలు ఉన్నాయి. పాలకవర్గాల గడువు ముగియడానికి ముందే రాష్ట్రంలోని అన్ని డీసీసీబీల చైర్మన్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. సొసైటీలు, సహకార బ్యాంకుల అభివృద్ధి కోసం మరికొంత కాలం పాటు పాలకవర్గాల గడువు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలను జూన్ వరకు వాయిదా వేసిన నేపథ్యంలో ఇప్పట్లో సహకార సంఘ ఎన్నికలు కూడా నిర్వహించే అవకాశాలు కూడా లేవు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల పాటు గడువు పెంచుతూ ఉత్తర్వులు జారీచేసింది. పాలకవర్గాల గడువు పెంచినందుకు డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, తుమ్మల నాగేశ్వర్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. పీఏసీఎస్‌ల పాలకవర్గం గడువు, డీసీసీబీల పాలకవర్గం పొడిగింపుతో బ్యాంకుల అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.

సన్నాలతో చిక్కులే



వాతావరణంలో మార్పులు పంటల సాగుపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు రాత్రి పూట చలి వాతావరణం ఉండటంతో సన్న రకాల వరి సాగు కష్టంగా మారింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సాగర్ ఆయకట్టులో సుమారు 6.5లక్షల ఎకరాల్లో వరి సాగు అవుతుండగా, 90శాతం మేర సన్నరకాలే ఉన్నాయి. ఈ రకాల పంట వేసిన దగ్గర నుంచి ఆశించిన స్థాయిలో ఎదుగుదల లేకపోగా, పంట ఎర్రగా మారుతోంది. పైగా అదును రాకముందే తల్లి కర్ర నుంచి కంకి బయటకు వస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో పంట ఎదుగుదల లోపించడంతో పాటు మిగతా కర్రల నుంచి కంకులు వచ్చే పరిస్థితి కనిపించక దిగుబడులపై ప్రభావం పడుతుందని రైతులు చెబుతున్నారు.

- (ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ వ్యవసాయం)

- అదునుకు ముందే కంకి
- ఎదుగుదల లేక ఎర్రగా మారిన పైరు
- పెరిగిన యూరియా వాడకం
- వాతావరణంలో మార్పులే కారణం
- శాస్త్రవేత్తల సలహాలు కరవు

యాసంగిలో కష్టమే

ఆయకట్టులో ఐదేళ్లుగా ప్రైవేట్ వరి సన్న రకాలను రైతులు అధికంగా సాగు చేస్తున్నారు. ఈ సన్నాలు ప్రధానంగా వానాకాలంలో మాత్రమే సాగుకు అనుకూలంగా ఉంటాయి. యాసంగిలో వాతావరణ పరిస్థితులను అవి తట్టుకోలేవని వ్యవసాయధికారులు చెబుతున్నారు. సన్న రకాలు చాలా సున్నితంగా ఉండటంతో అధిక ఉష్ణోగతలు, చలిని తట్టుకోలేవు. ప్రస్తుతం 36 డిగ్రీల ఉష్ణోగ్రత, రాత్రి పూట మంచుకురుస్తుండడంతో భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఉన్నాయి. నవంబరు-డిసెంబరు నెలల్లో నాట్లు వేసిన వరి పైర్లు తెగుళ్లబారిన పడుతున్నాయి. రైతులు సేంద్రీయ ఎరువులు వాడకుండా కేవలం భాస్వరం ఎరువులను విచ్చలవిడిగా వినియోగిస్తుండటంతో పిలకలు రాకుండానే ముందుగానే కంకులు వస్తున్నట్టు వ్యవసాయధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

తెగుళ్ల బెడద

సన్నాలు నాట్లు వేసిన దగ్గర నుంచి తెగుళ్ల వెంటాడుతున్నాయి. పంట ఎర్రగా మారడంతో పాటు మొగి పురుగు వ్యాప్తి అధికంగా ఉంది. ముందుగా వేసిన వరి నాట్లు వేసి రెండు నెలలు గడిచినా, కనీసం అడుగు కంటే మించి పెరగలేదు. రైతులు ఎకరానికి 4-5బస్తాలు యూరియా వేస్తున్నారు. అధిక నత్రజని వినియోగంతో పంటకు అగ్గి తెగులు వ్యాపిస్తుండటంతో వాటి నియంత్రణకు రైతులు మందులు పిచికారీ చేస్తున్నారు. పంటల సాగు ఆశాజనకంగా లేక రైతులు ఆందోళన చెందుతున్నారు.

సన్నాలు ఎందుకు?

సాధారణంగా యాసంగి సాగు అంటే గుర్తుకు వచ్చేది ఎంటీయు-1010 దొడ్డు రకం వరిమాత్రమే. ఈ రకం అధిక వేడిని తట్టుకుంటుంది. తెగుళ్ల బెడద ఉండదు

- మిగతా 6వ పేజీలో...



జాతరకు వేళాయె

- రేపటి నుంచి పెద్దగట్టు లింగమంతుల జాతర
- 15 లక్షలకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా
- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు

యాదవుల ఆరాధ్య దైవం లింగమంతులస్వామి పెద్ద(గొల్ల)గట్టు జాతర ఆదివారం ప్రారంభం కానుంది. సూర్యాపేట జిల్లా కేంద్ర సమీపంలోని లింగమంతుల స్వామి గుట్ట వద్ద ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జాతర కొనసాగనుంది. జాతరకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివచ్చి మొక్కు తీర్చుకోనున్నారు. దీంతో అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేయనుండగా, హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలను దారి మళ్లించనున్నారు.

•6లో..

ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి



ఇందిరమ్మ ఇంటి పథకంపై కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గత నెల 26న ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిర్మాణాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మేస్త్రీలకు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభమైన గ్రామాల్లో నిర్మాణాలకు విస్తీర్ణం, చెల్లింపులు, వినియోగించాల్సిన సాంకేతిక అంశాలను ఆమె వివరించారు. కొత్తగా నిర్మించిన ఇళ్లకు మాత్రమే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లింపులు ఉంటాయన్నారు. పాత ఇళ్లకు ఎలాంటి నిధులు ఇవ్వడం జరగదన్నారు. ఉన్న ఇంటికి కొనసాగింపుగా ఇల్లు నిర్మించినా, బిల్లులు చెల్లించేది లేదని స్పష్టం చేశారు. వివిధ దశల్లో చెల్లింపుల విధానాన్ని, ఆయా ఇంటి నిర్మాణంలో వాడాల్సిన సామగ్రి, ఇతర సాంకేతికతలను వివరించారు.

లబ్ధిదారుల జాబితాలను సిద్ధం చేయాలి

ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఆధారంగా అన్ని గ్రామాల్లో అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎంపీడీవోలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 20 నాటికి అన్ని గ్రామాలకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను రూపొందించాలన్నారు. పట్టణాలు, మండల కేంద్రాల్లో ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణం చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి, డీపీవో వెంకయ్య, డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, ఇన్‌చార్జి డీఆర్‌వో వై.అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారంలో కలెక్టర్ తనిఖీలు

(ఆంధ్రజ్యోతి, శాలిగౌరారం): మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకుల వసతి గృహాన్ని, ఎస్సీ హాస్టల్‌ను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు. తొలుత కస్తూర్బా వసతి గృహంలో వంటగది, డ్రైనేజీని పరిశీలించి అపరిశుభ్రంగా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి భోజనం, విద్యా సంబంధిత విషయాలు అడిగి తెలుసుకున్నారు. కోతుల బెడద ఉందని, ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరగా, తక్షణమే తన నిధుల ద్వారా సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. అనంతరం పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలించి వైద్య సేవలపై రోగులతో ఆరా తీశారు. ఆమె వెంట ఆర్డీవో అశోక్‌రెడ్డి, గృహనిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్, తహసీల్దార్ పి.యాదగిరి, ఎంపీడీవో బానోతు సుధాకర్, కేజీబీవి ఇన్‌చార్జి ఎస్‌వో నాగరాణి, తదితరులు ఉన్నారు.

నక్షా సర్వే కోసం ఏరియల్ సర్వే




ఏరియల్ సర్వేకు వెళ్తున్న మిర్యాలగూడ మునిసిపల్ అధికారులు

- మునిసిపల్ కార్యాలయంపై డీజీపీఎస్ యంత్రం ఏర్పాటు
- మునిసిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్

మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో నక్ష సర్వే కోసం హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించినట్టు మునిసిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ తెలిపారు. సర్వే ఆఫ్ ఇండియా ఏడీ ఫరీద, సర్వే డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అధికారులతో కలిసి హెలీకాప్టర్ ద్వారా ట్రయల్ వేశామన్నారు. సర్వే ఆఫ్ ఇండియా, మునిసిపాలిటీ, రెవెన్యూ తదితర శాఖల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన నేషన్ జియోస్పేషియల్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్ (నక్షా) సర్వేకు రాష్ట్రంలో మిర్యాలగూడతో కలిపి 10 పట్టణాలు పైలట్ ప్రాజెక్టుగా ఎంపికయ్యాయన్నారు. సర్వే టీమ్ పలు అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు డ్రోన్ల సాయంతో సర్వే చేపట్టడంపై శిక్షణ ఇచ్చారన్నారు. డ్రోన్లు సేకరించిన వివరాలను మునిసిపల్ కార్యాలయ భవనంపై ఏర్పాటు చేసిన డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్(డీజీపీఎస్) యంత్రం నిక్షిప్తం చేసుకుంటుందన్నారు. పట్టణ పరిధిలో పలు శాఖల సహకారంతో ఏర్పాటు చేసిన 14 బృందాలు పట్టణ శివారు ప్రాంతాల నుంచి 255 మీటర్ల బఫర్ జోన్ నిర్ణయించి సర్వే చేపడతాయన్నారు. ప్రైవేట్ సంస్థ భాగస్వామ్యంతో నక్షా సర్వే చేపడుతున్నట్టు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అధికారులు హరీష్, సోమయ్య, అంజయ్య, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సరిపడా యూరియా



శ్రీనివాసనగర్‌లో గోదాములో నిల్వచేసిన యూరియాను పరిశీలిస్తున్న శ్రవణ్‌కుమార్

జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రవణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీనివాసనగర్‌లోని ఎన్‌డీసీఎంఎస్, కేకే ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని ఆయన తనిఖీచేశారు. జిల్లాలోని అన్ని పీఏసీఎస్‌లలో, ఎన్‌డీసీఎంఎస్‌లలో సరిపడా యూరియా నిల్వ ఉందన్నారు. సోమ, మంగళవారాల్లో రెండు ర్యాక్స్‌తోపాటు ఈ నెలలో మరో 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా రానుందన్నారు. వ్యవసాయాధికారుల సూచనల మేరకు రైతులు యూరియాను వాడుకోవాలన్నారు. అధికంగా యూరియా వినియోగిస్తే పంటపొలాల్లో చీడపీడలు అధికమై అగ్గి తెగులు, కాండంలో పురుగులు అధికంగా వచ్చి పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏవో సైదానాయక్, రైతులు శేఖర్‌రెడ్డి, హరిబాబు, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దున్నే వాడికి భూమి..

గీసేవాడికి చెట్టు

- నేడు బొమ్మగాని ధర్మభిక్షం జయంతి



తెలంగాణ సాయుధ పోరాటమంటే గుర్తొచ్చే వారిలో ధర్మ భిక్షం ముందు వరుసలో ఉంటారు. అణగారిన, పేద బతుకుల మెతుకు కోసం ఆయన పడిన తపన అనిర్వచనీయం. గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలతో కొట్లాడి అనేక పథకాలను తీసుకొచ్చిన ఘనత ఆయన సొంతం. ఓవైపు రాజకీయ నేతగా చట్టసభల్లో కొట్లాడుతూనే, మరోవైపు పీడిత ప్రజల్ని చైతన్యవంతం చేస్తూ ఉద్యమాల బాట పట్టించారు. దున్నేవాడికి భూమి ఇవ్వాలని, గీసేవాడికి చెట్టు కావాలని నినదించిన ఆయన గీత కార్మికుల సంక్షేమానికి నాడు ఎన్టీఆర్‌తో మాట్లాడి మద్యపాన నిషేధ సమయంలో కల్లును మినహాయింపజేశారు. నేడు ఆయన జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం..

•7లో..

నీటి నాణ్యత లోపించకుండా చూడాలి

జిల్లా క్వాలిటీ కంట్రోల్ ఏఈఈ రిష్మ



జిల్లా పరిషత్ పాఠశాలలో నీటి ట్యాంకును పరిశీలిస్తున్న రిష్మ

మర్రిగూడ, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): నీటిలో నాణ్యత లోపించకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా క్వాలిటీ కాంట్రోల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ రిష్మ అన్నారు. శుక్రవారం శివన్నగూడ గ్రామంలో మంచినీటి ఎద్దడి నివారణకు అధికారులు చేపట్టిన ఇంటింటి సర్వేలో ఆమె పాల్గొన్నారు. జిల్లా పరిషత్ పాఠశాల, గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ పాఠశాలలో ఉన్న నీటి ట్యాంకులను, కుళాయిలను పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి నిరంతరం నీటిని సరఫరా జరిగేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయ కలిగినప్పుడు బోర్ ద్వారా నీటిని అందించాలని సూచించారు. ఆమె వెంట మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, గ్రిడ్ ఏఈ వెంకటేష్, కార్యదర్శులు లక్ష్మి, నరేష్, తదితరులు ఉన్నారు.

జాతరకు వేళాయే



లింగమంతులస్వామి మూలవిరాట్



గట్టుపైన ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు



రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతర దురాజ్‌పల్లి లింగ మం తుల స్వామి జాతర రేపటి (ఆదివారం) నుంచి ప్రా రంభం కానున్నది. భక్తులకు అసౌకర్యం కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. తెలంగాణ నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజ రుకానున్నారు.
- (ఆంధ్రజ్యోతి,సూర్యాపేట కలెక్టరేట్)

» రేపటి నుంచి పెద్దగట్టు లింగమంతుల జాతర
» 15 లక్షలకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా.
» ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

లింగమంతులస్వామి పెద్ద(గొల్ల)గట్టు జాతర రేపు ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. సూర్యాపేట సమీపంలో జాతీయ రహదారి 65 పక్కనే ఉన్న లింగమంతుల స్వామి గుట్ట వద్ద ఈనెల 16 నుంచి 20వ వరకు ఐదు రోజుల పాటు జాతర కొనసాగనుంది. రెండేళ్లకోసారి జాతర నిర్వహిస్తారు. ఈ జాతరకు రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు విచ్చేస్తారు. తెలంగాణ నుంచి కాక ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు విచ్చేసి లింగమంతుల స్వా మికి మొక్కులు చెల్లించుకోనున్నారు. ప్రధానంగా యా దవులు, గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరుకా నున్నారు. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలతో పాటు ఖమ్మం, వరంగల్, రంగారెడ్డి, మహ బూబ్‌నగర్, కృష్ణా జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చి గొర్రెలు, మేక పోతుల, కోళ్లను బలి ఇస్తారు.

జాతరకు సౌకర్యాలు

జాతరకు 15 లక్షల మందికి పైగా భక్తులు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. జాతరకు వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకుని గతంలో తాగునీటి కోసం, వంటలు చేయడానికి, కనీస అవసరాలకు నీటి కోసం నీటితొట్లను మరమ్మత్తు చేయించి వాటిలో నీటిని నింప నున్నారు. కోనేరు సమీపంలో మహిళలకు ప్రత్యేకంగా గదులను ఉపయోగంలోకి తీసుకొచ్చారు. తాత్కాలిక మరుగుదొడ్లు, భక్తులు పుణ్యస్నానాలు ఆచరించడానికి కుళాయిలు ఏర్పాటు చేశారు. గుట్టపై వేలాది గొర్రెలు బలి ఇస్తుండడంతో గుట్టపై అపరిశుభ్రంగా ఉండకుండా జెట్టింగ్ మిషన్‌ను ఏర్పాటు చేశారు.

దిష్టిపూజతో ఆరంభం

ప్రతిసారి జాతర ముందు సూర్యాపేట మండలం కేసారం గ్రామం నుంచి దేవత విగ్రహాలను తీసు కొచ్చి దిష్టిపూజ నిర్వహిస్తారు. దిష్టిపూజ ప్రారంభం నుంచి జాతర ముగిసే వరకు ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కళకళాడుతుంది. భక్తి శ్రద్ధలతో నైవేద్యాలు, బోనాలు, పసుపు, కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. ఆదివారం అర్ధరాత్రితో ప్రారంభమయ్యే లింగమంతులస్వామి జాతర ఐదు రోజుల పాటు ఎంతో వైభవంగా జరగనుంది.

దద్దరిల్లనున్న బేరీ చప్పుళ్లు

జాతర సందర్భంగా ఓలింగ..ఓలింగా.. అంటూ భక్తులు పెద్ద ఎత్తున జాతరలో సందడి చేస్తారు. దేవాలయ ప్రాంతమంతా ఓ లింగ.. లింగా నామస్మరణతో మార్మోగుతుంది ఆలయ పరిసరాలు బేరీ చప్పుళ్లు, గజ్జెల లాగుల మోతతో దద్దరిల్లుతుంది. వీటితో పాటు యాదవులు కటారుల విన్యాసాలు ఆకట్టుకోనున్నాయి.

ప్రతి పని మర్రి చెట్టు కిందే నిర్ణయం

గుట్ట కింద భాగంలో కొన్ని వందేళ్ల చరిత్ర కల్గిన మర్రిచెట్టు వేల మంది భక్తులకు నీడనిస్తుంది. మర్రి చెట్టు విశిష్టత గురించి వచ్చిన భక్తులు కథలు కథలుగా చెప్పుకుంటారు. గుట్ట చుట్టూ తీరిక లేకుండా తిరిగిన భక్తులకు మర్రి చెట్టు ఉపశమనం కలిగిస్తుంది. గుట్టపైన ఏర్పాటు చేసిన చలువ పందిళ్ల కంటే మర్రి చెట్టు నీడ అమోఘం. గుట్టపైన జరిగే ప్రతి పని చెట్టు కిం దనే నిర్ణయాలు జరుగుతాయి.

పటిష్ఠ బందోబస్తు

జాతర ప్రారంభం కానున్నందున శాంతి భద్రతల దృష్ట్యా పోలీసు సిబ్బంది పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. జాతరకు వచ్చే భక్తులకు పలు శాఖల అధికారులు ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక నిఘా.

పెద్దగట్టుపైన, గుట్ట కింద భాగంలో మున్సిపాలిటీ అధికారులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకు పారిశుధ్య కార్మికులను మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహించనున్నారు. దీని కోసం కార్మికులను 90శాతం జాతరకు కేటాయించినట్లు సమాచారం.

60 ప్రత్యేక బస్సులు

సూర్యాపేటఅర్బన్ : జాతరకు భక్తుల సౌకర్యార్థం సూర్యాపేట డిపో నుంచి 60 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్ఎం జానీరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సూర్యాపేట నుంచి జాత ర వరకు బస్ టికెట్ ధర పెద్దలకు రూ. 40, పిల్లలకు రూ. 20 నిర్ధేశించడం జరిగిందన్నారు. అంతకముందు సూర్యాపేట డిపో నుంచి డీఎం సురేందర్ జాతర బస్సులను ప్రారంభించారు.

జాతరకు సర్వం సిద్ధం : కలెక్టర్



గుట్టపై ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

దురాజ్‌పల్లి వద్ద పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరకు అన్ని ఏర్పాట్లు సిద్ధ చేశామని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. జాతర ఏర్పాట్లపై శుక్రవారం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మా ట్లాడారు. జాతరకు లక్షలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశామన్నారు. పారిశుధ్య నిర్వహణకు మూడు షిఫ్టుల్లో షిఫ్టుకు 130 మంది చొప్పున సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా 110 మంది విద్యుత్ అధికారులు 9 ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి పర్యవేక్షించనున్నట్లు వివరించారు. మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ ద్వారా పెద్దగట్టు పైన, కింది భాగంలో ప్రత్యేక నీటి ట్యాంకులు ఏర్పాటు చేసి తాగునీటిని అందించనున్నట్లు స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 24 మంది వైద్యులు, 190 మంది వైద్య సిబ్బంది 8ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకుని విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. వీరితో పాటు మూడు అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ఆధ్వర్యంలో 60 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామన్నారు. నాణ్యత లేని ఆహార పదార్థాలు విక్రయించకుండా ఉండేందుకు ఫుడ్ కమిటీలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జాతరలో ఎలాంటి సమస్యలు తలెత్తినా సూర్యాపేట ఆర్డీవో, జాతర నోడల్ ఆఫీసర్ వేణుమాధవ్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమావేశం లో అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి పెద్దగట్టు చైర్మన్ పోలెబోయిన నర్సయ్యయాదవ్, సీపీవో కిషన్, డీఎంహెచ్‌వో డాక్టర్ కోటాచలం, డీఎస్పీ జి.రవి, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్లు కృష్ణయ్య, శ్యాంసుందర్‌రెడ్డి, దేవాలయ ఈవో కుశలయ్య, తదితరులు పాల్గొన్నారు.

మొదటి రోజు ఇలా..

మాఘపౌర్ణమి ఆదివారం అర్ధరాత్రి సందర్భంగా జాతర ప్రారంభమవుతుంది. సూర్యాపేట మండలం కేసారం గ్రామం నుంచి దేవరపెట్టెను తీసుకొని ఎడ్లబండ్లు, ట్రాక్టర్లపై మెంతబోయిన కుటుంబ సభ్యులు ఓ లింగ. ..ఓ లింగా నామస్మరణంతో సంప్రదాయ దుస్తులు ధరించి ఆలయం వద్దకు చేరుకుంటారు. అక్కడ మంద గంపలతో ఆలయం చుట్టూ గంపల ప్రదిక్షణ చేస్తారు.

రెండో రోజు సౌడమ్మకు మొక్కులు

గంపల ప్రదర్శన అనంతరం రెండో రోజు సోమవారం సౌడమ్మ, ఆకుమంచమ్మ, యలమంచమ్మ విగ్రహాలను పూజిస్తారు. భక్తులు ప్రత్యేకంగా బోనాలు వండి నైవేద్యం సమర్పించి సౌడమ్మ తల్లికి మొక్కులు చెల్లిస్తారు.

మూడో రోజు.. చంద్రపట్నం..

మూడో రోజు జాతరలో చంద్రపట్నం వేస్తారు.ఉదయం యాచకులతో కలిసి రాజులు, పూజారులు గుడి ప్రాంగణంలో చంద్రపట్నం వేసి బైరవుడికి పోలురాస్తారు. ప్రత్యేక పూజల అనంతరం ఆచారం ప్రకారం కేసారం నుంచి వచ్చిన బండ్లు తిరిగి వెళ్తాయి.

నాలుగోరోజు నెలవారం..

నాలుగోరోజు బుధవారం నెలవారం చేస్తారు.కొత్తగా తెచ్చిన మట్టి బోనం కుండలతో పాలు పొంగించి స్వామి వారికి పూజలు నిర్వహిస్తారు. సౌడమ్మ తల్లికి సైతం మొక్కులు చెల్లిస్తారు. సాయంత్రం చంద్రపట్నాన్ని కండ్లకు అద్దుకొని గుట్టపై ఉన్న పుట్టలో పోస్తారు. అనంతరం దేవరపెట్టెను ఊరేగింపుగా కేసారంకు తరలిస్తారు.

ఐదో రోజు జాతర ముగింపు.

జాతర సందర్భంగా ఐదో రోజు ప్రత్యేక పూజల అనంతరం జాతర ముగుస్తుంది. అదే రోజు జాతర సందర్భంగా హుండీలలో భక్తులు వేసిన కానుకలు లెక్కిస్తారు.

లతీఫ్ సాహెబ్ గుట్టపై మంటలు



లతీఫ్ సాహెబ్ గుట్టపై వ్యాపిస్తున్న మంటలు

నల్లగొండ క్రైం, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా కేంద్రంలోని లతీఫ్ సాహెబ్ గుట్టపై శుక్రవారం రాత్రి సమయంలో మంటలు అంటుకున్నాయి. దీంతో స్థానికులు వెంటనే పోలీసులకు, ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి ఆధ్వర్యంలో సీఐలు, పోలీస్ సిబ్బంది, ఫైర్ అధికారులతో కలిసి ఫైరింజన్ సాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఫైరింజన్ గుట్టపైకి వెళ్లేందుకు వీలు లేకపోవడంతో పోలీస్, ఫైర్ సిబ్బంది, యువకులు స్వయంగా వారే శ్రమించి గుట్టపైకి చేరుకొని మంటలను ఆర్పారు. ఆకతాయిలు, యువకుల ప్రమేయంతోనే గుట్టపై మంటలు చెలరేగే అవకాశం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

సోషల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థి అదృశ్యం



నల్లగొండ క్రైం, ఫిబ్రవరి14 (ఆంధ్రజ్యోతి) : సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ విద్యార్థి శుక్రవారం ఉదయం నుంచి కని పించడం లేదు. అనుముల సోషల్ వెల్ఫేర్ స్కూల్ జిల్లా కేంద్రం లోని సాగర్ రోడ్డులో ఉన్న పోప్‌పాల్ జూనియర్ కళాశాల భవనంలో తాత్కాలికంగా నడుస్తోంది. ఆపాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మిర్యాలగూడ మండలం గోగోరిగూడెం గ్రామానికి చెందిన శాంసన్ రాజు ఉదయం హాస్టల్ నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయినట్లు నల్లగొండ వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు వన్‌టౌన్ సీఐ నంబర్ 8712670141, ఎస్ఐ నంబర్ 8712577228కు సమాచారం ఇవ్వాలని సీఐ తెలిపారు.

వేడి బూడిద పడి ఆరుగురికి గాయాలు

● యాదాద్రి థర్మల్ విద్యుత్ పరిశ్రమలో ప్రమాదం



ప్రమాద స్థలంలో కార్మికులు

దామరచర్ల, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామ శివారులోని యాదాద్రి థర్మల్ విద్యుత్ పరిశ్రమలో వేడి బూడిద పడి ఆరుగురు కార్మికులు గాయపడ్డారు. ఇందు కు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. థర్మల్ విద్యుత్ పరిశ్రమలోని 2వ యూని ట్‌లో విద్యు దుత్పత్తి చేస్తున్న క్రమంలో ఓ ప్రదేశంలో బూడిద నిలిచి బాయిలర్ ఆగిపోయింది. ఈ క్రమంలో ఆ బూడిదను కార్మికులు తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు వేడి బూడిద వారిపై పడి కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో తాళ్లవీరప్పగూడెం గ్రామానికి చెందిన చిచ్చా, దుబ్బతండాకు చెందిన రూప్లా, హతీరాం, వీర్లపాలెం గ్రామానికి చెందిన లింగా, అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు, పంజాబ్ రాష్ట్రానికి చెందిన వికాస్ జైస్వాల్ ఉన్నారు. తీవ్రంగా గాయపడిన వారిని అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం మిర్యాలగూడకు తరలించారు. వైద్యుల సూచన మేరకు వారిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని డీఆర్‌డీవో వైద్యశాలకు తరలించారు. ఆరుగురిలో ఇద్దరు తీవ్రంగా గాయపడగా, అందరి పరిస్థితి మెరుగ్గానే ఉంది.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నల్లగొండ క్రైం, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటన నల్లగొండ పట్టణ పరిధిలోని చర్లపల్లి సమీపంలో ఉన్న హూండాయి షోరూం వద్ద శుక్రవారం జరిగింది. నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన రెబ్బలపల్లి శంకర్, కొంగ ప్రకాశ్ శుక్రవారం అర్ధరాత్రి కిరాణ సరుకులు కొనుగోలు చేసేందుకు హైదరాబాద్‌కు స్కూటీపై వెళ్తున్నారు. ఈ క్రమంలో మార్గమధ్యలో అద్దంకి బైపాస్‌లో ఉన్న హూండాయ్ షోరూం వద్ద స్కూటీ నడుపుతున్న శంకర్ అజాగ్రత్తగా, అతి వేగంగా నడపి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకి బలంగా ఢీకొట్టాడు. ఈప్రమాదంలో స్కూటీపై నుంచి కిందపడడంతో ఇద్దరికి తీవ్ర రక్తగాయాలయ్యాయి. దీంతో వారిని న ల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వెనకాల కూర్చున్న కొంగ ప్రకాశ్ (20) శుక్రవారం ఉదయం తెల్లవారు జామున మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు.

చండూరులో బీఆర్ఎస్ నాయకుడి అరెస్ట్

● పలు సెక్షన్ల కింద కేసు నమోదు ● రిమాండ్‌కు తరలించిన పోలీసులు ● అర్ధరాత్రి అరెస్టుతో కిడ్నాప్ అయ్యారంటూ కలకలం

చండూరు, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా చండూరులో బీఆర్ఎస్ నాయకుడు, 4వ వార్డు మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్‌ను పోలీసులు అర్ధరాత్రి దాటిన తర్వాత అరెస్టు చేయడం కలకలం రేపింది. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత శేఖర్ ఇంటికి వెళ్లిన పోలీసులు ఆయన్ను అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. దీంతో గుర్తు తెలియని వ్యక్తులు, ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఆయన ఇంటిపై దాడి చేసి కిడ్నాప్ చేశారని పట్టణంలో కలకలం రేగింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. చండూరుకు చెందిన చిట్టిప్రోలు మహేష్ పట్టణంలో ఆటోమొబైల్ దుకాణం నిర్వహిస్తున్నాడు. మహేష్‌కు, వార్డు మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్‌కు లావాదేవీల విషయంలో వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో ఈ నెల 6వ తేదీన ఆయన మహేష్ దుకాణానికి వెళ్లి తనకు డబ్బులు ఇవ్వాలని, అసభ్యంగా తిడుతూ దాడి చేసి, భయభ్రాంతులకు గురిచేశాడు. ఈ ఘటనలో గాయాలపాలైన మహేష్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. శేఖర్ తనపై హత్యాయత్నం చేశాడని అదే రోజు చండూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసు నమోదుచేసి శుక్రవారం తెల్లవారుజామున అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు చండూరు సీఐ వెంకటయ్య తెలిపారు.



అన్నెపర్తి శేఖర్

అధికార పార్టీ నేతల ప్రోద్బలంతోనే..

ఈ సందర్భంగా శేఖర్ భార్య, చండూరు మాజీ జడ్పీటీసీ సంతోష, కుటుంబసభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. తన భర్త శేఖర్‌ను అర్ధరాత్రి సమయంలో తమ ఇంట్లో నిద్రిస్తున్న క్రమంలో పోలీసులను తలుపులు కొట్టి నిద్రలేపారని, కారులో వచ్చి భర్తను తీసు కువెళ్లారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త ఆచూకీ అడిగినా స్థానిక పోలీసులు సమాచారం ఇవ్వకపోవడంతో అయోమయానికి గురైనట్లు తెలిపారు. ఎట్టకేలకు పోలీసులు తీసుకెళ్లారని తెలిసిందన్నారు. తాను జడ్పీటీసీగా, తన భర్త పట్టణంలో వార్డు కౌన్సిలర్‌గా ఐదేళ్లు ప్రజలకు సేవ చేశామని, కావాలనే అధికార పార్టీకి చెందిన నేతల ప్రోద్బలంతోనే అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె ఆరోపించారు.

రాజకీయ కక్షతోనే కేసుల నమోదు : బీఆర్ఎస్

రాజకీయ కక్షలతోనే మునిసిపల్ మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్‌పై అక్రమ కేసులు బనాయించారని బీఆర్ఎస్ మండ్రఅధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అరాచకాలను ప్రశ్నిస్తే, వారి ఇళ్లపై అర్ధరాత్రి దాడులు చేసి కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆగడాలను చూస్తూ ఊరుకోబోరని హెచ్చరించారు.

సన్నాలతో చిక్కులే

(5వ పేజీ తరువాయి)

ఎకరానికి సుమారు 45-50 బస్తాల (70కిలోలు) వరకు దిగుబడి వస్తుంది. పెట్టుబడి కూడా చాలా తక్కువ. సుమారు మూడు దశాబ్దాలుగా ఈ రకం సాగు చేసిన రైతులు ఐదేళ్లుగా వరుసగా సన్నాలను మాత్రమే సాగు చేస్తున్నారు. ఈ సన్న రకాలకు మార్కెట్లో డిమాండ్ అధికంగా ఉండటంతో పాటు పచ్చి ధాన్యాన్ని ఆరబెట్టకుండా నేరుగా వ్యాపారులు కొనుగోలు చేస్తుండటంతో రైతులు ఈ రకాలపై ఆసక్తి చూపుతున్నారు. దిగుబడులు 30 బస్తాలకు మించి రాకున్నా, సన్నాలను మాత్రం రైతులు వదలక పోవడంతో నష్టాలబారిన పడుతున్నారు.




వరిలో తల్లి కర్ర నుంచి వచ్చిన కంకి

సూచనలు కరువు


దొడ్డు రకాలు సాగు చేసిన రైతులు మంచి దిగుబడులతో ప్రయోజనం పొందుతున్నారు. సన్న రకాలు సాగు చేసిన రైతులు మాత్రం నష్టపోతున్నారు. సన్నాలకు వచ్చే తెగుళ్లు, సాగు యాజమన్యాలపై సరైన సూచనలు చేసే వారే కరువయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పురుగు మందుల దుకాణదారులు ఇచ్చే మందులనే పిచికారీ చేయడం వల్ల పెట్టుబడులు పెరగడంతో పాటు రైతులు నష్టపోతున్నారు. జిల్లాలో ప్రభుత్వ కృషి విజ్ఞాన కేంద్రాలు, వరి పరిశోధనా సంస్థలు ఉన్నా, సాగుకు సంబంధించి క్షేత్ర స్థాయిలో సరైన సమగ్ర యాజమాన్యంపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం లేదని రైతులు వాపోతున్నారు. పంటల సాగులో వచ్చే సమస్యలపై ఎప్పటికపుడు అవగాహన కల్పించేలా వ్యవసాయశాఖ చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

నెల రోజులకే పొట్టకు వచ్చింది



నేను ఐదెకరాల్లో సన్న రకం వరి సాగు చేశా. డిసెంబరు 5న నారు పోసి జనవరి 5వ తేదీన నాటు వేశా. నాటు వేసిన నెల రోజులకు పొట్టకు వచ్చి తల్లి కర్ర బయటికి వచ్చింది. పంట జానెడుకు మించి పెరగలేదు. నాటు వేసేటప్పుడు ఎకరానికి రెండు బస్తాల అడుగుపిండి, ఇప్పటి వరకు రెండు బస్తాల యూరియా వేశా. అయినా పంట ఎదుగుదల లోపించింది. మొగి పురుగు వ్యాపించడంతో మందులు పిచికారీ చేశా. పంట ఆశించిన స్థాయిలో ఎదగలేదు. దిగుబడులు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు.
-మన్నె నాగేశ్వరరావు. రైతు, తుంగపాడు

పెట్టుబడులు పెరుగుతున్నాయి



నాలుగున్నర ఎకరాల్లో వరి సాగు చేశా. వాతావరణ మార్పులతో పంటలో ఎదుగుదల లేదు. ఇప్పటి వరకు ఎకరానికి 5 బస్తాల వరకు యూరియా వేశా. పంటలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. తల్లి కర్ర నుంచి కంకులు వస్తున్నాయి. తెగుళ్ల సమస్య అధికమైంది. పెట్టుబడులు భారీగా పెరుగుతున్నాయి. దిగుబడులు ఆశించిన మేర రావు. సాగులో ఇబ్బందులు పడుతున్నాం. చేసిన కష్టం చేతికి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు.
-ఆంజనేయులు, రైతు, త్రిపురారం

గుడిపల్లి హత్య కేసు నిందితుడి తలకు గాయాలు

● పోలీసులే కొట్టారని ఎస్పీకి కుటుంబసభ్యుల ఫిర్యాదు

దేవరకొండ, పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి14(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా గుడిపల్లి మండలకేంద్రానికి చెందిన పోశంరెడ్డి నారాయణరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న వినోద్ తలకు గాయంపై వివాదం నెలకొంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. హత్య కేసులో నిందితుడైన వినోద్‌ను గుడిపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని కొట్టడంతోనే తలకు గాయాలయ్యాయని నిందితుడి బంధువులు రెండు రోజుల క్రితం ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ఎస్పీ విచారణకు దేవరకొండ ఏఎస్పీ మౌనికను విచారణ అధికారిగా నియమించగా విచారణ కొనసాగుతుంది. హత్య కేసులో నిందితుడిగా గుర్తించిన గుడిపల్లి పోలీసులు అరెస్ట్ చేసి తీవ్రంగా కొట్టడంతో తలకు గాయాలు అయ్యాయని బంధువులు ఆరోపిస్తున్నారు. తలకు గాయం అయిన వినోద్‌ను బుధవారం ఆసుపత్రిలో చికిత్స చేయించి రిమాండ్‌కు పంపినట్లు బంధువులు తెలుపుతున్నారు. కొండమల్లేపల్లి సీఐ ధనంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిందితుని కొట్టారని విచారణ జరిపి న్యాయం చేయాలని నిందితుడి కుటుంబసభ్యులు కోరుతున్నారు. కాగా గుడిపల్లి పోలీసులు వినోద్ తట్టు తగిలి కిందపడడంతో తలకు గాయమైందని పేర్కొంటున్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు దేవరకొండ ఏఎస్పీ మౌనిక విచారణ చేపడుతున్నారు. నివేదిక అందితేనే పూర్తి వివరాలు తెలుస్తాయి

ఆటో, ట్రాక్టర్ ఢీకొని 10మందికి గాయాలు

● బంధువు అంత్యక్రియలకు వెళ్లి వస్తుండగా ఘటన

చిలుకూరు, ఫిబ్రవరి14(ఆంధ్రజ్యోతి):ఆటో, ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో 10 మందికి గాయాలయ్యాయి. ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ, హుజూర్‌నగర్ రహదారిపై మండల కేంద్రం చిలుకూరులో శుక్రవారం జరిగింది. పోలీసులు, బాధితులు వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం గ్రామానికి చెందిన 9 మంది మహిళలు మునగాల మండలం తురకగూడెం గ్రామంలో బంధువు చనిపోవడంతో అంత్యక్రియలకు వెళ్లి ఆటోలో తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో కోదాడ నుంచి హుజూర్‌నగర్ వెళ్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టడంతో ఆటో పల్టీ కొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న లక్కమల్ల నాగమణి, మేరమ్మ, కందుల సుజానమ్మ, మెండెం మరియమ్మ, చింతమల్ల మరియమ్మ, బడిగ మరియరాణికు తీవ్ర గాయాలయ్యాయి. జడ బంకమ్మ, చింతమల్ల కాశమ్మ, కొండ తేజమ్మ, ఆటో డ్రైవర్ వడిగ వీరబాబులకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే 108లో హుజూర్‌నగర్ ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన 6 గురిని సూర్యాపేట ఆసుపత్రికి తరలించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను మండలంలోని చింతచెట్టుతండాలో శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఆయేషా



ఆయేషా

హాలియా, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): జాతీయ కబడ్డీ పోటీ లకు నల్లగొండ జిల్లా నుంచి హాలియా మునిసిపాలిటీ ఇబ్రహీంపేటకు చెందిన ఆయేషా ఎంపికైనట్లు కోచ్ అన్వర్‌ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 15 నుంచి 18 వరకు హర్యానాలో జరగబోయే 71వ సీనియర్ మహిళా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో రాష్ట్ర జట్టు నుంచి ఆడనున్నట్లు తెలిపారు. గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లో ఉన్న సాయి అకాడమీకి రాష్ట్రం నుంచి ఆయేషా ఖేలో ఇండియా భారత మహిళా జట్టు శిక్షణ శిబిరానికి కూడా ఎంపికైంది. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా తన ఆట ప్రతిభ కనబరచాలని గ్రామ పెద్దలు, మున్సిపాలిటీ ప్రజలు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

మునుగోడు రూరల్, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి) :కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా మునుగోడు మండలం ఊకొండి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నిమ్మల నాగరాజుతో యాదాద్రి భువనగిరి జిల్లా జనపల్లి గ్రామానికి చెందిన మానసతో వివాహామైంది. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. భర్తతో గొడవపడి శుక్రవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు 108 లో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తర లించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఫిర్యాదు అందలేదని ఎస్సై రవి తెలిపారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

మునుగోడు రూరల్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా మునుగోడు మండలం చొల్లేడు గ్రామంలో విద్యుదాఘాతంలో ఎద్దు మృతి చెందింది. మండంలోని చొల్లేడు, చీకటిమామిడి రోడ్డులోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చొల్లేడు గ్రామానికి చెందిన రైతు వంగూరి అంజయ్యకు చెందిన ఎద్దు మేత మేసుకుంటూ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి ప్రమాదవశాత్తు మృతి చెందింది. విద్యుత్ అధికారుల నిర ్లక్ష్యంతో ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెను కిందికి నిర్మించడంతో విద్యుత్ షాక్‌కు గురై తన ఎద్దు మృతి చెందిందని రైతు వంగూరి అంజయ్య ఆవేదన వ్యక్తం చేశాడు.

సారా స్వాధీనం

మేళ్లచెర్వు, ఫిబ్రవరి14 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం చింత్రియాల గ్రామంలో గుగులోతు విజయ ఇంటివద్ద సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన గుగులోతు వెంకటేశ్వర్లు తన భార్య విజయ తమ ఇంటి ఆవరణలో సారా విక్రయిస్తున్నారని సమాచారంతో తనిఖీ చేయగా 2 లీటర్ల సారా లభించింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, పీడిత ప్రజల హక్కుల కోసం ప్రజల్ని చైతన్యం చేసిన కమ్యూనిస్టు నేత. దున్నేవాడికి భూమి కావాలని, గీసేవాడికి చెట్టు కావాలని, గీత కార్మికుల రక్షణకు ఎక్స్‌గ్రేషియా హక్కు కోసం సుదీర్ఘకాలం పోరాడి జీవితాంతం ప్రజల బాగుకోసం పనిచేసిన నాయకుడు బొమ్మగాని ధర్మభిక్షంగౌడ్. స్వాతంత్ర్య అనంతర భారతదేశంలో జాతీయ స్థాయిలో గీత కార్మికుల హక్కుల రక్షణకు చట్టాలను తేవడంలో సఫలీకృతమై నేటికీ ఆయా వర్గాల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ధర్మభిక్షంగౌడ్ జయంతి సందర్భంగా..

దున్నేవాడికి భూమి
గీసేవాడికి చెట్టు

● పేదల పాలిట చైతన్యదీప్తి బొమ్మగాని ధర్మ భిక్షం ● అణగారిన వర్గాల వెన్నంటే ఉండి పోరాటం చేసిన నేత



బొమ్మగాని ధర్మభిక్షంగౌడ్(ఫైల్)

ధర్మభిక్షం పోరాట ఫలితమే

మోత్కూరు, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లాతోపాటు రాష్ట్రవ్యాప్తంగా కల్లు గీత కార్మికులకు అందుతున్న సంక్షేమ పథకాలన్నీ అఖిల భారత గీత పనివారల సంఘం మాజీ అధ్యక్షుడు, దివంగత బొమ్మగాని ధర్మభిక్షం పోరాడి సాధించినవేనని గీత కార్మికులు చెప్పుకుంటారు. గీత కార్మికుల సంక్షేమం కోసం ఆయన ఎన్నో పోరాటాలు చేసి ప్రభుత్వం నుంచి రావాల్సిన ఎన్నో హక్కులను సాధించిపెట్టారు. హక్కుల సాధనకోసం ప్రభుత్వంపై పోరాటంతో పాటు గీత కార్మికులు వారి బాధ్యతలను గుర్తించేలా చైతన్యపరిచేవారు. ధర్మ భిక్షం పోరాట ఫలితంగానే త్రివిధ పన్ను విధానం రద్దయింది. హర్రాజు విధానం రద్దయి సొసైటీలు ఏర్పాటయ్యాయి. గీత పారిశ్రామిక కార్పొరేషన్ ఏర్పడింది. గీత కార్మికులకు ఉపాధి కల్పించడం కోసం తాటి, ఈత చెట్లు పెంచుకోవడానికి ప్రభుత్వం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఇచ్చేలా, ప్రభుత్వ భూమి లేని చోట భూమికొని ఇచ్చేలా ప్రభుత్వాన్ని ఒప్పించి జీవో జారీ చేయించారు. చెట్లు పెంచడానికి మండలంలోని మోత్కూరు, పొడిచేడు, ముశిపట్లతోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు 150 సొసైటీలకు ఒక్కో సొసైటీకి ఐదు ఎకరాల చొప్పున భూమి కేటాయించారు. చెట్టుపై నుంచి పడి మృతి చెందిన వారికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా, 50 ఏళ్లు నిండినవారికి వృద్ధాప్య పింఛను ఆయన పోరాట ఫలితమే. సొసైటీలకు సొంత భవనాలు నిర్మించుకునేలా గీతకార్మికులను ఆయన ప్రోత్సహించేవారు. ఆయన ప్రోత్సాహంతో మోత్కూరుతో పాటు ఉమ్మడి జిల్లాలో గీత పారిశ్రామిక సహకార సంఘాలకు పలుచోట్ల సొంత భవనాలు నిర్మించారు. ఆయన పోరాట ఫలితంగా యాదాద్రి భువనగిరి జిల్లా నందనంలో నీరా పరిశ్రమ ఏర్పాటు, నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలో తాటి ఉత్పత్తుల కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వాల నుంచి జీవోలు విడుదలైనా అవి కార్యరూపం దాల్చలేదు. ఆయన పోరాటాన్ని తామ మరువలేమని, మోత్కూరులో ఆయన విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తామని గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి పబ్బు వీరస్వామి, మోత్కూరు మండల నాయకుడు అన్నెపు వెంకట్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి చెప్పారు.



మోత్కూరులో నిర్మించిన గీత సంఘం భవనాన్ని 1990లో ప్రారంభించిన ధర్మభిక్షం (ఫైల్)



సూర్యాపేటటౌన్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాటంలో బొమ్మగాని ధర్మభిక్షందిది కీలక పాత్ర. ఉద్యమమే జీవితంగా, విద్యార్థి దశ నుంచి తుది శ్వాసవరకు తన పోరాటాన్ని కొనసాగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మును గోడు మండలం ఊకొండి గ్రామంలో 1922 ఫిబ్రవరి 15న ధర్మభిక్షం జన్మించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ముందు వరుసలో ఉండి ఐదేళ్లకుపైగా జైలు జీవితం గడిపారు. సూర్యాపేటలో మెట్రిక్యులేషన్ చదివారు.

ధర్మభిక్షం రాజకీయ జీవితం

స్వాతంత్ర్యం అనంతరం 1952లో తొలిసారిగా హైదరాబాద్ రాష్ట్ర శాసనసభకు సూర్యాపేట నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభకు 1957లో నకిరేకల్ నుంచి 1962లో నల్లగొండ నుంచి గెలుపొందారు. అంతేకాకుండా 1951 నుంచి 1973వరకు భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) కార్యదర్శిగా నల్లగొండ జిల్లా నుంచి పనిచేశారు. 1972 నుండి కార్యవర్గ సభ్యుడిగా 1991లో 10వ లోక్‌సభ స్థానానికి ఎన్నికయ్యారు. 1996లో 11వ లోక్‌సభ స్థానానికి రెండోసారి ఎన్నికయ్యారు. అయితే ఈ ఎన్నికల్లో నల్లగొండ నుంచి 480 మంది ఫ్లోరైడ్ బాధితులు పోటీ చేసినప్పటికీ 76వేల మెజార్టీతో గెలుపొందారు.

గౌడ కులస్తుల అభివృద్ధికి..

ధర్మభిక్షం రాజకీయ ప్రస్థానమే కాకుండా గౌడ కులస్తుల అభివృద్ధికి, హక్కులకోసం ఎనలేని కృషి చేశారు. సూర్యాపేట జిల్లాకేంద్రంలోని గాంధీ పార్కులో రెండో గీత పనివారుల సంఘం సభలో గీత వృత్తిదారులకు ఎక్స్‌గ్రేషియా రూ.500 వచ్చేలా అప్పటి ఎక్సైజ్‌శాఖ మంత్రి పురుషోత్తంరెడ్డితో ప్రకటన చేయించి అమలు చేయించారు. మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖరెడ్డితో మాట్లాడి గీత కార్మికులకు రూ.200 పింఛన్ అందేలా కృషిచేశారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా మద్యనిషేధం విధించిన సమయంలో తాటికల్లు, ఈతకల్లును మినహాయింపునకు వచ్చేలా ఎన్టీఆర్‌తో మాట్లాడి ఒప్పించారు. తాటికల్లు, ఈతకల్లు శీతలపానీయమని ఒప్పించి, నీరాగా గుర్తింపు తీసుకొచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్, మూసీ ప్రాజెక్టుల్లో పనిచేసే కార్మికుల హక్కులకోసం అనేక ఉద్యమాలు చేశారు.

దేవరకొండతో అనుబంధం

దేవరకొండ: మాజీ ఎంపీ ధర్మ భిక్షం పేద ప్రజల సమస్యలపై ఎన్నో పోరాటాలు నిర్వహించారు. గీత పనివార్ల సంఘం ఏర్పాటు చేసి దున్నవాడికే భూమి, గీసేవాడికే చెట్టు అనే నినాదంతో పోరాటాలు నిర్వహించి విజయం సాధించారు. దేవరకొండ ప్రాంతంపై ధర్మభిక్షానికి అనుబంధం ఉంది. ఎస్ఎల్‌బీసీ, భూపోరాటం, కార్మిక పోరాటాల్లో దేవరకొండ ప్రాంతానికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు పల్లా పర్వత్‌రెడ్డి, ఎలిమినేటి పెద్దయ్య, ఉజ్జిని యాదగిరిరావు, పల్లా నర్సిరెడ్డిలతో కలిసి పోరాటాలు చేశారు. ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎంపీగా గెలుపొంది దేవరకొండ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారు. జర్నలిస్టుగా మీజాన్, రయ్యత్, గోల్కొండ, విశాలాంధ్ర పత్రికల్లో పనిచేసి కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

గుట్ట మండలంలో అభివృద్ధి పనులు

యాదగిరిగుట్ట రూరల్: బొమ్మగాని ధర్మభిక్షంగౌడ్ 1991, 1996లో యాదగిరిగుట్ట మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. చిన్నకందుకూర్ గ్రామంలో ఆయుర్వేద వైద్యశాల ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ (ఆయుష్) మంజూరు చేయించి రూ.2లక్షలవరకు నిధులు మంజూరు చేయించారు. అదే గ్రామంలో రూ.1.50లక్షలతో పశువైద్యశాలకు సైతం నిధులు కేటాయించారు. దాతరుపల్లిలో రూ.లక్షతో పశువైద్యశాల భవన నిర్మాణం చేయించారు. ఈ ప్రాంతంలో గీత పనివారల సంఘం ఏర్పాటు చేయించి ఎంతోమంది గీత కార్మికులకు సేవలు అందించి అండగా నిలిచారు. సీపీఐ ఆధ్వర్యంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక పోరాటాలు చేసి నేటి పేదప్రజల హృదయాల్లో నిలిచిన గొప్ప వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారు. ప్రస్తుతం సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ధర్మభిక్షం ఆశీస్సులతోనే ఎదిగారు.

మోత్కూరుతో అనుబంధం మరువలేనిది



ధర్మ భిక్షం గీత పనివారల సంఘం జాతీయ అధ్యక్షుడైనప్పటికీ మోత్కూరు ప్రాంతంపై ఆయన ప్రత్యేక అభిమానం చూపేవారు. ఈ ప్రాంతంలో సీపీఐ, గీత పనివారల సంఘం బలపడటానికి ఆయన ఎంతో తోడ్పాటునందించారు. పలుమార్లు అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ (రామన్నపేట) సీపీఐ అభ్యర్థుల గెలుపుకోసం ప్రచారంచేశారు.

దామోదరెడ్డి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, యాదాద్రి భువనగిరి

కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం



ధర్మభిక్షం గీత కార్మికుల పక్షాన అనేక పోరాటాలు చేశారు. తాటి, ఈత కల్లును నీరాగా గుర్తించడంలో ఆయన చూపిన చొరవ వెలకట్టలేనిది. పింఛన్, ఎక్స్‌గ్రేషియా, సొసైటీలు ఏర్పాటులో ధర్మభిక్షం కృషిచేశారు. ధర్మభిక్షం రాజకీయాలకు అతీతంగా జీవితాంతం ప్రజల కోసం పోరాడారు.

బొమ్మగాని శ్రీనివాస్, గీత సంఘం రాష్ట్ర కార్యదర్శి, సూర్యాపేట

మహాక్రతువులకు ముమ్మర ఏర్పాట్లు



యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ సమీపంలో ఏర్పాటు చేసిన స్వాగత తోరణం

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయంలో మహాక్రతువులకు ముమ్మర ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ నెల 19 నుంచి దివ్య విమాన రాజగోపురానికి మహాకుంభాభిషేకం, మార్చి 1నుంచి 11 వరకు 11 రోజుల పాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు అధికారులు తగిన ఏర్పాట్లల్లో నిమగ్నమయ్యారు. కుంభాభిషేకం నిర్వహించేందుకు ఆలయ ఉత్తర తిరువీధిలో హోమ కుండాల ఏర్పాటు పనులు చకచకా సాగుతుండగా వార్షిక బ్రహ్మోత్సవాలకు స్వాగత తోరణాల ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందుకుగాను కుంభాభిషేకం ప్రారంభానికి తొమ్మిది రోజుల ముందు నుంచి ఆలయం పూర్తిగా విద్యుత్‌దీపాలు, కొండకింద రింగ్‌రోడ్డు, గండిచెరువు తదితర ప్రాంతాలు అలంకరించి శోభాయమానం చేశారు. యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ వద్ద భారీ స్వాగతం తోరణం ఏర్పాటు చేశారు. ఎడమ వైపు మహాకుంభాభిషేకం, కుడివైపు వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ప్రకటనతో ఆహ్వాన తోరణం సిద్ధం చేశారు. భువనగిరి, యాదగిరిగుట్ట పట్టణం, మండలంలోని వంగపల్లి, యాదగిరిపల్లి ప్రధాన కూడలీల వద్ద వీటి ఏర్పాటుకు కర్రలు పాతారు. ముందు నుంచే ఏర్పాట్ల పనులు సాగుతుండటంతో ఈసారీ ఈవో ముందుగా చెప్పినట్లుగా వార్షిక బ్రహ్మోత్సవాలు వచ్చే బ్రహ్మోత్సవాలకు గుర్తుండేలా జరగనున్నట్లు స్థానికంగా చర్చనీయాంశమైంది.

తాత్కాలికంగా మెడికవర్ ఆసుపత్రి

స్వామివారి భక్తుల కోసం ప్రత్యేకంగా ఆసుపత్రిని నిర్వహించేందుకు మెడికవర్ ఆసుపత్రి వైద్యులు ముందుకొచ్చారు. ఇందుకోసం కొండపైన బస్టాండ్ ప్రాంగణం (ప్రధాన కార్యాలయానికి ఎదురుగా) తాత్కాలికంగా ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. ఈ నెల 17న ప్రారంభం కానున్న ఆసుపత్రిలో పేషెంట్ల బెడ్లు సిద్ధం కాగా షిఫ్టుల వారీగా ఇద్దరు వైద్యులతో సేవలు అందివ్వనున్నారు.

వైభవంగా సువర్ణ పుష్పార్చన, ఊంజల్ సేవోత్సవాలు

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామివారి సన్నిధిలో శుక్రవారం స్వామివారికి స్వర్ణపుష్పార్చన, అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం వైభవంగా జరిపారు. ఆగమశాస్త్ర రీతిలో వేడుకలు నిర్వహించిన పూజారులు వేకువజామున సుప్రభాత సేవతో స్వయంభువులను మేల్కొలిపి పంచామృతాలు, వేద మంత్ర పఠ నాలతో అభిషేకం, తులసీదళాలు, కుంకుమతో అర్చించారు. ప్రాకార మండపంలో హోమం, నిత్యకల్యాణం సంప్రదాయరీతిలో కొనసాగాయి. సాయంత్రం ప్రధానాలయంలో కొలువుదీరిన ఆండాళ్ అమ్మవారికి పట్టువస్త్రాలు, ముత్యాలు, బంగారు ఆభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించి సేవలో తీర్చిదిద్దారు. అర్చకుల వేదమంత్ర పఠనాలు, ఆస్థాన విద్వాంసులచే ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా సాగింది. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల నుంచి రూ. 19,00,015 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు.

సర్వేకు పైసా వసూల్

(5వపేజీ తరువాయి)

అధికారుల చుట్టూ తిరిగితే పనికాలేదని, చివరికి మూడెకరాలకు రూ.50 వేల లంచమిస్తే సర్వే చేశారని, మళ్లీ అందులోనూ తప్పులున్నాయని, సరిహద్దు సమస్య వస్తే చివరికి గ్రామంలో పెద్దమనుషుల సమక్షంలో సర్దుబాటు చేసుకొని రాజీపడాల్సి వచ్చిందని తెలిపాడు.

● చండూరు మండలం కొండాపురంలో ఇద్దరు రైతుల మధ్య సరిహద్దు పంచాయితీ నెలకొనడంతో ఓ రైతు తన భూమిని తేల్చాలంటూ సర్వేకు దరఖాస్తు చేసుకున్నాడు. సర్వే నిర్వహించిన మండల సర్వేయర్ కొలతలు నిర్వహించి, ఆ దరఖాస్తుదారుడికి అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చాడు. అయితే ఇది సరికాదని, తనకు అన్యాయం జరిగిందని ఇంకో రైతు జిల్లా సర్వేయర్‌కు దరఖాస్తు చేసుకోగా, వారు నిర్వహించిన సర్వేలో ఈ రైతుకు అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చారు. దీంతో ఇద్దరు సర్వేయర్లు రెండు రకాల రిపోర్టులివ్వడంతో రైతుల మధ్య వివాదం చెలరేగి గొడవపడ్డారు. పోలీస్‌స్టేషన్‌లోనూ కేసులు పెట్టుకున్నారు. చివరికి పెద్దమనుషుల సమక్షంలో ప్రైవేట్ సర్వే చేయించుకున్నా, ఇరువర్గాలు ఆమోదించకపోవడంతో ప్రస్తుతం ఆ భూమిని సాగుచేయకుండా వదిలేశారు.

● దామరచర్ల మండలం కేశవాపురం రెవెన్యూ గ్రామ పరిధిలో ఓ భూయజమాని సర్వేకు దరఖాస్తు చేసుకోగా, గత ఏడాది సెప్టెంబరులోనే నోటీసులిచ్చినా, నేటికీ సర్వే చేయలేదు. సర్వేయర్లు బిజీగా ఉన్నారనే కారణం చెబుతున్నారని, ఏదోరకంగా సర్వే చేయించుకోవాలని ప్రయత్నిస్తున్నామని పేరు చెప్పడానికి ఇష్టపడని సదరు భూయజమాని తెలిపాడు.

● కట్టంగూరు మండలం పిట్టంపల్లిలో రెండు కుటుంబాల మధ్య భూవివాదం ఉంది. ఇక్కడ ఇద్దరు సర్వేయర్లు వేర్వేరు రిపోర్టులివ్వడంతో రెండు కుటుంబాల మధ్య వివాదం మరింత పెరిగింది. ఒక సర్వేయర్ పెద్ద ఎత్తున ముడుపులు తీసుకొని తప్పుడు రిపోర్టు ఇచ్చారని ఓ కుటుంబం ఆరోపిస్తూ, మరో సర్వే కోరితే, వారికి అనుకూలంగా ఇంకో సర్వేయర్ రిపోర్ట్ ఇచ్చాడు. కానీ, ఆయన బదిలీపై వెళ్లడంతో రిపోర్ట్ ఇవ్వకపోవడంతో మళ్లీ ఈ కుటుంబాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.

● జిల్లా కేంద్ర సమీపంలోని ఓ మండలంలో ఏడాదికాలంగా దాదాపు 45 వరకు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. కారణమేంటని ఆరాతీస్తే ముడుపులివ్వకపోవడం వల్లే సర్వేకు సర్వేయర్లు రావడం లేదని, పైగా వేరే ప్రాంతాల్లో డిప్యూటేషన్‌పై ఉన్నామని కొన్నాళ్లు వేచి ఉండాలని సూచిస్తున్నారని, అదే ముడుపులిచ్చినవారికి మాత్రం ఆదివారాలు సైతం వచ్చి సర్వే చేసి వెళ్తున్నారని భూయజమానులు వాపోతున్నారు.

ప్రైవేట్ వ్యక్తులను నియంత్రిస్తేనే

జిల్లాలో సర్వేయర్ల కొరత నెపంతో సర్వే విభాగం అధికారులు చేస్తున్న తప్పిదాలు రైతులకు శాపంగా మారాయి. పలు మండలాల్లో సర్వేకు దరఖాస్తులు ఇస్తే, సదరు సర్వేయర్ లేక ఇన్‌చార్జి సర్వేయర్ భూముల కొలత బాధ్యతను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ప్రైవేట్ సర్వేయర్లు, ప్రభుత్వ సర్వేయర్ కలిసి ఎవరికి అనుకూలంగా రిపోర్ట్ ఇవ్వాలనుకుంటే, అందుకనుగుణంగా కొలతలు వేసి, హద్దులను ప్రైవేట్ సర్వేయర్లు నిర్ధారిస్తున్నారని దీంతో వివాదాలకు చెలరేగుతున్నాయని పలువురు రైతులు వాపోతున్నారు. ప్రధానంగా భూముల విలువలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంటోంది. ల్యాండ్ సర్వే విభాగంలో ప్రైవేట్ వ్యక్తుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తమవుతోంది.

నేతన్న పొదుపు.. కార్మికుడికి మదుపు

● దరఖాస్తు దారులకు చివరి గడువు నేడే ● పరిశీలన తర్వాతే అర్హుల ఎంపిక
● నూతన నిబంధనలతో పథకం అమలుకు ప్రణాళికలు సిద్ధం



చేనేత మగ్గంపై నేస్తున్న కార్మికుడు

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): చేనేత మగ్గం వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు, అనుబంధ కార్మికులకు చేయూతనిచ్చే కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయడమే కాకుండా ప్రత్యేకంగా నిధులు కూడా విడుదల చేసింది. ప్రతి చేనేత కార్మికుడు వారు తయారు చేసే వస్త్ర ఉత్పత్తి ద్వారా పొందుతున్న వేతనంలో కొంత డబ్బును పొదుపు చేస్తే..దానికి రెట్టింపుగా ప్రభుత్వం ఆ కార్మికుల ఖాతాలో జమచేస్తోంది. గతంలోనూ ఈ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా ' తెలంగాణ నేతన్నకు పొదుపు' పథకం పేరిట ఈ విధానానికి మార్గదర్శకాలను జారీ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసే ప్రక్రియలోని నిబంధనలు కాకుండా నూతన నిబంధనలతో పథకం అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

చేనేతల పొదుపు పథకం రెండేళ్లకు అమలు

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2017లో చేనేత రంగానికి, కార్మికులకు చేయూతనిచ్చేందుకు కార్మికుడు పొదుపు చేసిన మొత్తానికి రెట్టింపు ఇచ్చేందుకు అమలు చేసింది. మూడేళ్లపాటు జమ చేసిన పొదుపు చేసిన డబ్బులకు రెండింతలు ప్రభుత్వం కలిపి వారి అవసరాల కోసం కాలపరిమితి తీరగానే విడుదల చేసింది. ఈ ప్రభుత్వం ఈ పథకానికి కాలపరిమితి రెండేళ్లకు కుదించింది. ప్రతి కార్మికుడు నెలనెలా పొందే వేతనంలో 8 శాతం చెల్లిస్తే ప్రభుత్వం 16 శాతం కలిపి చెల్లిస్తోంది. గతంలో ఇద్దరు అనుబంధ కార్మికులకు అవకాశం కల్పించగా ఈ ప్రభుత్వం కేవలం ఒక అనుబంధ కార్మికుడికే అవకాశం కల్పించింది.

మార్చి నుంచి ఈ పథకం ప్రారంభించనున్న ప్రభుత్వం

మార్చి ఒకటో తేదీ నుంచి ఈ పథకం అమలుకు క్షేత్రస్థాయి అధికారులు జిల్లాలోని చేనేత సహకార సంఘాల్లో పనిచేసే కార్మికులకు ఇప్పటికే అవగాహన కల్పించారు. ముందుగా రాష్ట్రంలోనే అతిపెద్ద చేనేత కేంద్రమైన భూదాన్‌పోచంపల్లిలోనే అమలుకు శ్రీకారం చుట్టనుంది. ఈ మేరకు కార్యాచరణ సిద్ధం చేశారు. గతంలో కార్మికులు జమ చేసిన తర్వాత నిర్లక్ష్యం చేశారనే విమర్శలు చేశారనే అపవాదు ఉంది. అందుకే ప్రభుత్వం చెల్లించే సాయాన్ని పూర్తిస్థాయిలో పొందేందుకు వీలుగా కార్మికులకు అవగాహన కల్పించి ఈపథకం వైపు ఆసక్తి పెంచుతున్నారు. గతంలో కార్మికులు ఈ పథకాన్ని పొందినప్పటికీ కొత్తగా మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అర్హులకు మాత్రమే ఈ పథకం అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర చేనేత, జౌళి శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ బి.పద్మ తెలిపారు. ఈ నెల 15వ తేదీ వరకు గడువు విధించారు. అయితే గడువు పెంచాలని చేనేత కార్మికులు కోరుతున్నారు.

అర్హతలు ఇవీ..

- చేనేత కార్మికులకు తప్పనిసరిగా బ్యాంకు ఖాతాలు ఉండాలి.
- 18 ఏళ్లపైబడిన వారు జియో ట్యాగ్ కలిగి ఉండాలి.
- ప్రతి నెలా 15వ తేదీలోపు చేనేత కార్మికుడు రూ.1200, అనుబంధ కార్మికుడు రూ.600 రెండేళ్లపాటు జమ చేయాలి.
- కార్మికుడు అర్ధాంతరంగా చనిపోతే ఆ డబ్బు కార్మికుడు సూచించే నామినీకి లభిస్తుంది.

చేనేత, మరమగ్గాల సహకార సంఘాలు

జిల్లా	చేనేత సంఘాలు	మరమగ్గాల సంఘాలు	కార్మికులు
యాదాద్రి	44	07	21,882
నల్లగొండ	25	05	11,764
సూర్యాపేట	03	01	355
మొత్తం	72	13	34001

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న తెలంగాణ నేతన్న పొదుపు పథకాన్ని అర్హులైన చేనేత కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలి. ఇప్పటికే కార్మికులకు ఈ పథకంపై అవగాహన కల్పించి పథకం పొందేందుకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించాం. ఈనెల 15వ తేదీతో గడువు ముగుస్తున్నందున కార్మికులు దరఖాస్తులు అందజేయాలి. పరిశీలన అనంతరం మార్చిలో ఈ పథకం వర్తిస్తుంది. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉండడంతో మార్చి మూడో తేదీ తర్వాత అమల్లోకి వస్తుంది. కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

● బి పద్మ, తెలంగాణ చేనేత, జౌళి శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్

నకిలీ పత్రాలు సృష్టించిన రియల్ వ్యాపారి అరెస్టు

● సహకరించిన విలేకరి పరారీలో ● వివరాలు వెల్లడించిన ఏసీపీ మధుసూదన్‌రెడ్డి

చౌటుప్పల్ రూరల్ ఫిబ్రవరి 14: నకిలీ నాలా పత్రాలు తయారు చేసి ప్లాట్లు విక్రయించిన కేసులో రియల్ వ్యాపారిని పోలీసులు అరెస్టు చేయగా సహకరించిన విలేకరి పరారీలో ఉన్నాడు. ఏసీపీ మధుసూధన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తాళ్లసింగారం గ్రామానికి చెందిన సుర్వి అంజయ్యగౌడ్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. ఇతనిపై గతంలో అనేక రియల్ మోసం కేసులు ఉన్నాయి.

ఈ క్రమంలో అంజయ్యగౌడ్ కొంత మంది వ్యాపారులతో కలిసి మండలంలోని దామెరలో బొర్రెం భిక్షపతిరెడ్డి, వెంకట్‌రెడ్డిల నుంచి 15 ఎకరాల భూమిని కొనుగోలు చేసి . హెచ్ఎండీఏ అనుమతి లేకుండానే వెంచర్ ఏర్పాటు చేశారు. 2019 నుంచి ప్లాట్లను అక్రమంగా విక్రయించారు. 2024 జూలై నుండి నాలా అనుమతి ఉన్న ప్లాట్లను విక్రయించాలని కోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీంతో అప్పటి ఓ పత్రికా విలేకరి ఐతగోని రాఘవేంద్రను అంజయ్యగౌడ్ సంప్రదించాడు. రాఘవేంద్ర సూచన మేరకు అప్పటి ఇన్‌చార్జి ఆర్డీవో మహేందర్‌రెడ్డి సంతకాలను అంజయ్య, రాఘవేంద్రలు ఫోర్జరీ చేశారు. వెంచర్‌కు నాలా అనుమతి ఉన్నట్టు నకిలీ పత్రాలు తయారు చేసి అనేక ప్లాట్లను విక్రయించారు. ఈ ఉదంతంపై తంగడపల్లికి చెందిన ఓ వ్యక్తి ప్రస్తుత ఆర్డీవో శేఖర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. విచారణలో నాలా అనుమతి పత్రాలు నకిలీవి తేలాయి. ఆర్డీవో శేఖర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు సీఐ మన్మథకుమార్ కేసు నమోదు చేసి అంజయ్యగౌడ్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చి, న్యాయమూర్తి ఆదేశాల మేరకు నల్లగొండ జైలుకు తరలించారు. మరో నిందితుడు రాఘవేంద్ర పరారీలో ఉన్నాడు.

భారత్ టెక్స్‌లో మెరిసిన 'ఇక్కత్'

● దేశ రాజధానిలో భూదాన్‌పోచంపల్లి చేనేత కళాకారుడి వస్త్ర ప్రదర్శన



సందర్శకులకు 10వేల రంగుల షేడ్స్‌తో రూపొందించిన డబుల్ ఇక్కత్ వస్త్రాన్ని ప్రదర్శిస్తున్న బోగ బాలయ్య

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): న్యూఢిల్లీలో ఈనెల 14 నుండి 17వ తేదీ వరకు నిర్వహించే భారత్ టెక్స్ -2025 సందర్భంగా 'గ్లోబల్ టెక్స్‌టైల్స్ ఎక్స్‌పో' ప్రదర్శన శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా 5000 ప్రదర్శనలు, 6వేల మంది కొనుగోలు దారు లు, 1,20,000 మంది సందర్శకులు పాల్గొంటున్నారు. 2,20,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 20వేల ఉత్పత్తులు ప్రదర్శిస్తుండగా 110 దేశాలు, 400 మంది వక్తలు కలిసి మెగా ప్రదర్శన నిర్వహించే ఈ ఎక్స్‌పో అందరినీ అలరిస్తోంది. ఇందులో భాగంగా యాదాద్రి-భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లికి చెందిన చేనేత వస్త్ర శిల్పి బోగ బాలయ్య ఈ ఎక్స్‌పోలో పోచంపల్లి డబుల్ ఇక్కత్ గూర్చి వివరించేందుకు మగ్గం 'లైవ్ డెమో' ప్రదర్శించారు. ఎక్స్ పో సందర్శకులకు 10వేల రంగులతో షేడ్స్‌తో రూపొందించిన ఇండియా డబుల్ ఇక్కత్ వస్త్రంతోపాటు మగ్గంపైన నేసిన జాతీయ జెండాను ఆయన ప్రదర్శించారు. తెలంగాణ రాష్ట్రం నుండి పోచంపల్లి డబుల్ ఇక్కత్ ప్రదర్శనకు తనకు అవకాశం కలిగినందుకు చాలా సంతోషంగా ఉందని బోగ బాలయ్య అన్నారు. ఎక్స్‌పో సందర్శించిన వివిధ దేశాల ప్రతినిధులు పోచంపల్లి డబుల్ ఇక్కత్‌కు ఖండాంతరంగా ప్రాచుర్యం లభిస్తోందని ఆయన అన్నారు. మొత్తానికి భారత్ టెక్స్ -2025 నందు గ్లోబల్ టెక్స్‌టైల్స్ ఎక్స్‌పో ప్రదర్శనలో పోచంపల్లి ఇక్కత్ వస్త్రం మెరిసింది. కళాత్మకంగా రూపొందించిన బోగ బాలయ్య కళాత్మక నైపుణ్యాన్ని దేశ, విదేశీ ప్రతినిధులు ప్రశంసించారు.

ఎంజీయూ తెలుగు, ప్రాచ్య భాషల

పాఠ్య ప్రణాళిక మండలి అధ్యక్షుడిగా యాదయ్య

నల్లగొండ, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): ఎంజీయూ తెలుగు, ప్రాచ్య భాషల పా ఠ్య ప్రణాళిక మండలి అధ్యక్షుడిగా డాక్టర్ బెల్లి యాదయ్యను నియమిస్తూ ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ అల్తాఫ్ హుస్సేన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రముఖ కవి, రచయిత, అసోసియేట్ ప్రొఫెసర్, నకిరేకల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న డాక్టర్ బెల్లి యాదయ్యను నియమించి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు యువతేజం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

నల్లగొండక్రైం, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఎన్‌జీ కళాశాల మైదానంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 8 గంటల వరకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు యువత, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బ్యాంకుల్లో ఖాళీలను భర్తీ చేయాలి

● యూఎఫ్‌బీయూ జిల్లా కన్వీనర్ కత్తుల ఈశ్వర్‌కుమార్

నల్లగొండ, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): బ్యాంకుల్లో అన్ని కేడర్స్‌లో నియామకాలు చేపట్టాలని, రిక్రూట్‌మెంట్ చేయకపోవడం వల్ల బ్యాంకుల్లో పనిచేస్తున్న సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతుందని బ్యాంకు ఉద్యోగుల సంఘం (యూఎఫ్‌బీయూ) జిల్లా కన్వీనర్ కత్తుల ఈశ్వర్‌కుమార్ డిమాండ్ చేశారు. యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగుల కోరుతున్న విధంగా వారానికి 5 రోజుల పని దినాలు వెంటనే అమలు చేయాలని కోరారు. ఉద్యోగులకు పీఎల్ఐ ఇవ్వాలని, కస్టమర్ల నుంచి దురుసు ప్రవర్తన లేకుండా ఉద్యోగులకు పూర్తి స్థాయి రక్షణ ఉండాలన్నారు. బ్యాంకు ఉద్యోగులకు ఇస్తున్న లోన్ల మీద రెబెట్‌గా వస్తున్న ఇంట్రస్ట్ మీద ట్యాక్స్‌ను బ్యాంకు భరించాలని కోరారు. బ్యాంకుల్లో అవుట్ సోర్సింగ్ కింద ఉద్యోగులను నియమించవద్దని, వెంటనే కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, చట్టాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూఎఫ్‌బీయూ నాయకులు సుమన్, శ్రామిక్, రాజేశ్వర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, యాదయ్య, రాజీవ్, రాజు, ప్రవీణ్, నరసింహ, రియాజ్‌పాష, వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.



క్లాక్‌టవర్ వద్ద నిరసన తెలుపుతున్న బ్యాంకు ఉద్యోగులు

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

● సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్


సమావేశంలో మాట్లాడుతున్న చేనేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్‌రావు

నల్లగొండరూరల్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవనంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మగ్గం పని చేసే ప్రతీ చేనేత కార్మికుడితో పాటు అనుబంధ వృత్తి కార్మికులు మరో ఇద్దరికి చేనేత పొదుపు పథకం అమలుచేయాలని కోరారు. చేనేత మగ్గానికి అనుబంధంగా అచ్చు అతికేవారు, చిటికీ కట్టేవారు, పడుగు పోసేవారు, రంగులు అద్దేవారు, కండేలు పట్టే కార్మికులు జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత పొదుపు పథకంలో గతంలో చేనేత కార్మికులతో పాటు మరో ఇద్దరు అనుబంధ కార్మికులకు వర్తింపజేసేవారని తెలిపారు. ఈ పథకంలో ప్రతీ కార్మికుడు రూ.800 పొదుపు చేసుకుంటే రూ.1600 ప్రభుత్వం వారి ఖాతాలో జమ చేసేదని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత పొదుపు పథకంలో అనుబంధ కార్మికుల పొదుపు రూ.200 తగ్గిస్తూ రూ. 600 పొదుపు చేసుకుంటే రూ. 1200 ఖాతాలో జమ చేస్తామని చెప్పడం సరికాదని అన్నారు. చేసుకునే పొదుపును తగ్గించకుండా గతంలో మాదిరిగా పొదుపు పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు మరియు సహకార సంఘాలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ వెంటనే అమలు చేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. హౌస్ కం వర్క్ షెడ్ పథకం కింద చేనేత కార్మికులకు 120 గజాల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ. 10 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. గతంలో హామీ ఇచ్చిన ప్రకారం నూలు సబ్సిడీ 50 శాతం ఇచ్చి నగదు బదిలీ పథకం ద్వారా కార్మికుడి ఖాతాలో జమ చేయాలని కోరారు. చేనేత అనుబంధ కార్మికుల పొదుపు పథకం, రుణమాఫీ, ఇంటి నిర్మాణం, నూలు సబ్సిడీల విషయంలో చేనేత జౌళి శాఖ మంత్రి మరియు కమిషనర్ జోక్యం చేసుకొని పరిష్కారం చేయాలని అన్నారు. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కందగట్ల గణేష్, ఉపాధ్యక్షుడు కర్నాటి శ్రీరంగం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


హనుమంత సేవతో ఊరేగుతున్న స్వామివారు

వైభవంగా హనుమంతసేవ

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హరిహర క్షేత్రం గోపలాయపల్లి వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం హనుమంతసేవ ఘనంగా నిర్వహించారు. రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఉత్సవ మూర్తులను అర్చకస్వాములు కారంపూడి కృష్ణమాచార్యుల బృందం హనుమంత వాహనంపై ఆసీనులను చేసి ఆలయ వీధుల్లో ఊరేగించారు. వేణుగోపాలస్వామి క్షేత్రాన్ని రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికారి పొన్న శ్రీదేవి కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఆలయ అర్చకులు జడ్జీ దంపతులకు ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో దేవస్థాన అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ముగిసిన పగిడిమర్రి ఆలయ బ్రహ్మోత్సవాలు


ఉత్సవ మూర్తుల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

కనగల్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పగిడిమర్రి గ్రామంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ముగిశాయి. చివరి రోజు శుక్రవారం ఆలయం ఎదుట నిర్వహించిన అగ్నిగుండాల కార్యక్రమానికి గ్రామస్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అంతకుముందు ఉత్సవమూర్తులను ఊరేగింపుగా అగ్నిగుండాల వద్దకు తరలించారు. ఐదు రోజుల పాటు సాగిన బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిశాయని ఉత్సవకమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు గోలి జగాల్‌రెడ్డి, నుంకిరెడ్డి కృష్ణారెడ్డికృష్ణవేణి, గోలి నర్సిరెడ్డి, ఇడుకుల రవీందర్, అర్చకులు బత్తినోజు భూషనాచారి, కాంతాచారి, జానయ్య, కృష్ణయ్య, గ్రామస్థులు సింగం సత్తయ్య, వెంకన్న పాల్గొన్నారు.

ప్రజాపాలన ముసుగులో రాక్షస పాలన

● మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

నల్లగొండ క్రైం, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన ముసుగులో ప్రభుత్వం రాక్షస పాలన సాగిస్తోందని, ప్రజా సమస్యలపై ప్రశ్నించే నాయకుల గొంతును ప్రభుత్వం నొక్కుతుందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. చండూరు బీఆర్ఎస్ నేత అన్నెపర్తి శేఖర్ అరెస్ట్‌పై ఆయన శుక్రవారం ఎస్పీ శరత్ చంద్ర పవార్‌ను కలిసి వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పనితీరుపై ఇప్పటికే ప్రజలు ఒక అభిప్రాయానికి వచ్చారని, అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన బాట పడుతున్నారని అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే అభివృద్ధిని మరిచి వ్యక్తిగతంగా బీఆర్ఎస్ నాయకులపై కుట్రలకు చర్యలు చేపడుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. మంత్రి పదవి వస్తుందని ఊహించుకుని రాకపోవడంతో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని, శాశ్వతంగా మంత్రి పదవి రాదని తెలిస్తే ఏమవుతాడో అర్థం కావడం ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నాయకుడు అన్నపర్తి శేఖర్‌ను భయభ్రాంతులకు గురి చేసి అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం హేయమని అన్నారు. పోలీసులు, చట్టంపై తమకు గౌరవం ఉందని, శేఖర్ కుంటుంబానికి న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామన్నారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేయాలి



నార్కట్‌పల్లి బస్టాండ్ ఎదుట రాస్తారోకో చేస్తున్న అఖిలపక్షం నాయకులు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి పట్టణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులు పూర్తిచేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. నార్కట్‌పల్లి పట్టణంలో శుక్రవారం బస్టాండ్ ఎదుట రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులను రెండేళ్లయినా పూర్తి చేయలేదని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలన అంటూ పలు వేదికలపై చెప్పే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఇదేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. రోడ్డు విస్తరణ పనులను పూర్తిచేయకుంటే ఆందోళనను తీవ్రం చేస్తామన్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు చిరుమర్తి యాదయ్య, దుబ్బాక శ్రీధర్, చింతపల్లి బయ్యన్న, కొప్పు శ్రవణ్, వెంపటి శ్రీనివాస్, మునుకుంట్ల గణేష్, లింగాల యాదయ్య, దోసపాటి విష్ణుమూర్తి, పుల్లెంల వెంకట్, చెన్నారపు సత్తయ్య, వడ్డేపల్లి నాగరాజు, నడింపల్లి నరేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌వో ప్లాంట్లను అందజేసిన ఐడీబీఐ

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్లారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలకు ఐడీబీఐ బ్యాంకు ఎం.ఎడవల్లి శాఖ నీటి శుద్ధి యంత్రాలను (ఆర్‌వో సిస్టం) శుక్రవారం అందజేసింది. ప్రతీ సంవత్సరం నిర్వహించే సీఎస్ఆర్ (సామాజిక బాధ్యత) కార్యక్రమం కింద సుమారు రూ.లక్ష విలువైన రెండు ఆర్‌వో సిస్టంలను పాఠశాలలకు అందజేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఐడీబీఐ ఎం.ఎడవల్లి, నల్లగొండ శాఖల మేనేజర్లు నాగరాజు, సుజాత, ఫీల్డ్ ఆఫీసర్ రవి, హెచ్ఎం హిమజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

● జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య


నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న డీపీవో వెంకయ్య

కేతేపల్లి, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ఇప్పటి నుంచే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య అన్నారు. నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో సిబ్బంది హాజరు, వివిధ రకాల రికార్డులను పరిశీలించారు. స్థానికంగా చేపడుతున్న పారిశుధ్య పనులు, తాగునీటి సరఫరా తీరును తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి వివిధ రకాల పనుల వసూళ్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పన్నుల వసూళ్లు పెరగాలన్నారు. డిమాండ్ మేరకు కమర్షియల్, రెసిడెన్షియల్, ఆస్తి, ఇంటి పన్నుల వసూలుకు సిబ్బంది కృషి చేయాలని సూచించారు. పారిశుధ్య పనుల నిర్వహణ, తాగునీటి సరఫరా, పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సుభాన్, సిబ్బంది గీతాంజలి తదితరులు ఉన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలి

● ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు



మహాసభలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 14 : విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు కోరారు. పట్టణంలోని సుందరయ్య భవనంలో శుక్రవారం నిర్వహించిన ఎస్ఎఫ్ఐ నల్లగొండ డివిజన్ మహాసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ సుమారు రూ. 8,350 కోట్లు పెండింగ్ ఉన్నాయన్నారు. దీంతో ఎంతో మంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు ఫిబ్రవరి 19, 20 తేదీల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు సలీం, సీఐటీయూ నాయకులు దండంపల్లి సత్తయ్య, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు అశోక్ రెడ్డి, నలపరాజు సైదులు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్, ఆకారపు నరేష్, శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కావ్య, స్పందన, సిరి పాల్గొన్నారు.

నూరు శాతం ఓటు హక్కు వినియోగించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు

● ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ కేశవులు

నల్లగొండటౌన్, నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): రేపటి పౌరులను తీర్చిదిద్ది సమాజానికి దిక్సూచిగా ఉన్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వంద శాతం ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో చరిత్ర సృష్టించాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చదువుకున్న వారు, మేధావులు ఎంత పని ఉన్నా తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకుని సాధారణ ఓటర్లకు మార్గదర్శకులుగా నిలవాలని ఆయన కోరారు. అభ్యర్థులు ఎవరూ నచ్చని పక్షంలో నోటాకు ఓటు వేయాలని సూచించారు. కానీ ఎట్టి పరిస్థితుల్లో ఓటును వృథా చేయవద్దని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల చీఫ్ ఎలక్షన్ కమిషనర్ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీకి ఓటర్ చైతన్యంపై కార్యక్రమాలు నిర్వహించేందుకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. టీచర్స్ నియోజకవర్గం ఎన్నికలపై ఓటర్లతో చర్చావేదిక నిర్వహిస్తామని, గ్రాడ్యుయేట్ నియోజకవర్గం ఓటర్లకు సెమినార్ నిర్వహిస్తామని తెలిపారు. వీటిపై నిర్వహించే తేదీలను త్వరలో ప్రకటించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు, పారదర్శకంగా ఎన్నికలు జరిగే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో ఎంజీయూ విశ్వవిద్యాలయం ఓఎస్డీ ప్రొఫెసర్ అంజిరెడ్డి, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తోకల సుధారాణి, బీఆర్ఏఓయూ రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ అంతటి శ్రీనివాస్, మాదగోని భిక్షపతి గౌడ్, సమాచార పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులు తా ళ్ల నిరంజన్, రేఖ్యానాయక్, కట్ట శ్రీనివాస్, మెట్టు మధు, శ్రీకాంత్, మహేష్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం : డీఎస్పీ

● నల్లగొండ డివిజన్ కబడ్డీ విజేత శాలిగౌరారం


విజేతలతో శాలిగౌరారం ఎస్ఐ సైదులు, పీడీ బొడ్డు మల్లేష్

శాలిగౌరారం, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసిన ఉల్లాసం కలుగుతుందని నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి అన్నారు. మిషన్ పరివర్తన్ - యువతేజంలో భాగంగా నల్లగొండ సబ్ డివిజన్ స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో శాలిగౌరారం జట్టు డివిజన్ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో జట్టు క్రీడాకారులకు డీఎస్పీ కె.శివరాంరెడ్డి నగదు ప్రోత్సాహకంతో పాటు షీల్డ్‌తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాల నిర్మూలన కోసం యువత ముందుకు రావాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని అన్నారు. నేర నివారణలో యువతను భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. పోటీలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చక్కగా నిర్వహించిన పీఈటీలను, పీడీలను అభినందించారు. శాలిగౌరారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కొండల్‌రెడ్డి, శాలిగౌరారం ఎస్ఐ డి.సైదులు, పీడీ బొడ్డు మల్లేష్ సిబ్బందిని ఆయన అభినందించారు.

నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవు : డీఎంహెచ్‌వో

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ హెచ్చరించారు. గుడిపల్లి మండలంలోని రైతు వేదికలో శుక్రవారం దేవరకొండ నియోజకవర్గంలోని పీహెచ్‌సీ డాక్టర్లు, సిబ్బందికి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ యన మాట్లాడారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. వందశాతం లక్ష్య సాధన దిశగా పనిచేయాలని సూచించారు. పీహెచ్‌సీ పరిధిలోని ఉప కేంద్రాల పని తీరు మెరుగుపరిచేందుకు మండల వైద్యాధికారి ఎప్పటికప్పుడు తనిఖీ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో కేశవ రవి, అరుంధతి, కృష్ణకుమారి పాల్గొన్నారు.

ఉమా నాగలింగేశ్వర స్వామి కల్యాణోత్సవానికి రండి

● ఎమ్మెల్యే వీరేశం ఆహ్వానించిన ఆలయ కమిటీ


ఎమ్మెల్యే వీరేశానికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కట్టంగూరు, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): కట్టంగూరులోని ఉమా నాగలింగేశ్వర స్వామి కల్యాణం ఈనెల 26న నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆహ్వాన పత్రిక అందజేశారు. కల్యాణానికి హాజరు కావాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, మాజీఎంపీపీ రెడ్డిపల్లి సాగర్, ఆలయ కమిటీ చైర్మన్ ఎరుకల శ్రీను, నాయకులు మిట్టపల్లి శివ, బుచ్చాల వెంకన్న, అంజన్‌కుమార్, రెడ్డిపల్లి వీరస్వామి, అయితగోని నర్సింహ, మర్రి రాజు, చంద్రయ్య, గుండు శేఖర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

నాంపల్లి, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ యువత క్రీడల్లో రాణించి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుంభం కృష్ణారెడ్డి అన్నారు. నాంపల్లిలో గల రాధారుక్మిణి వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి విజేతగా మల్లేపల్లి టీం, ద్వితీయ విజేతగా గన్నె భీమనపల్లి టీంలు గెలుపొందగా కృష్ణారెడ్డి వారికి నగదుతో పాటు షీల్డ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు నాంపల్లి రమేష్, ఏదుల్ల కోటేష్, నాంపల్లి సతీష్, కటికర్ల శంకర్‌లను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, నాయకులుపాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలకు క్షయ నిర్ధారణ పరీక్షలు


శాలిగౌరారంలో టీబీ వ్యాధిపై సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శ్వేత

నకిరేకల్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): నకిరేకల్ ఏరియా ఆసుపత్రిలో ఆశ కార్యకర్తలకు శుక్రవారం క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యోగస్వీరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఓగోడు విస్తరణ అధికారి విశ్వనాధుల నరసింహాచారి, సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ యాసారపు రామకృష పాల్గొన్నారు.

● శాలిగౌరారం : శాలిగౌరారంలో వైద్య సిబ్బందికి క్షయ వ్యాధిని గుర్తించే సీవై పరీక్షల గురించి మండల వైద్యాధికారి శ్వేతవివరించారు. క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో టీబీ సూపర్ వైజర్ యాసారపు రామకృష్ణ, పీహెచ్ఎన్ రాములమ్మ, సూపర్‌వైజర్లు దయామణి, మరియా, హెల్త్ అసిస్టెంట్లు భాస్కర్, వెంకటనారాయణ, సైదులు, రవీందర్, పద్మావతి పాల్గొన్నారు.

గ్రామీణ బ్యాంకుల సేవలు ప్రశంసనీయం

నకిరేకల్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ బ్యాంకుల సేవలు ప్రశంసనీయమని నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య పేర్కొన్నారు. కళాశాల వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో స్థానిక తిప్పర్తి రోడ్డులో గల తెలంగాణ గ్రామీణ బ్యాంకులో శుక్రవారం నిర్వహించిన ప్రభుత్వ రంగ బ్యాంకులపై అవగాహన కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ జి. రాము, వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు పాల్గొన్నారు.

దర్వేశిపురం ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ


ప్రత్యేకాలంకరణలో అమ్మవారు

కనగల్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): దర్వేశిపురం స్టేజీ వద్ద గల రేణుకా ఎల్లమ్మ ఆలయానికి శుక్రవారం భక్తుల రద్దీ కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో మొక్కుబడి కల్యాణం నిర్వహించి చీరసారె ఒడిబియ్యం, బోననైవేద్యాలను సమర్పించారు. అంతకుముందు ఉదయం అమ్మవారికి అర్చకులు విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.

జ్యోతి మృతి బాధాకరం: కోమటిరెడ్డి

కట్టంగూరు, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పామనగుండ్ల గ్రామానికి చెందిన తణుకుల జ్యోతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుక్రవారం గ్రామంలో మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు గుమ్ముల మోహన్ రెడ్డి, నుంకరబోయిన నర్సింహా, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, నార్కట్‌పల్లి కాంగ్రెస్‌మండలాధ్యక్షుడు బత్తుల ఉషయ్య, నాయకులు మాద లింగస్వామి, చెరుకు యాదగిరి, చెవుగోని సాయిల్, రేకల శ్రీను, భూపాల్‌రెడ్డి, ముక్కమాల శేఖర్, వెంకట్ రెడ్డి, సత్తిరెడ్డి తదితరులు ఉన్నారు.

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442

యాదాద్రి : 1800 425 7106

సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.135	200	225
సూర్యాపేట	రూ.130	200	210
నల్లగొండ	రూ.125	195	210

ఉష్ణోగ్రత గరిష్ఠం 32.0 । కనిష్ఠం 20.4

ఓ రైతుకు చెందిన ఎనిమిది గుంటల భూమి సర్వే చేసేందుకు సర్వేయర్ రూ.15వేల లంచం డిమాండ్ చేయగా, కాళ్లావేళ్లా పడి బతిమాలితే రూ.12వేల లంచం తీసుకొని సర్వే చేసేందుకు అంగీకరించాడు. ఆ డబ్బు ముందే ఇవ్వాలని డిమాండ్‌తో విసిగిన సదరు భూయజమాని చివరికి అవినీతి నిరోధకశాఖను ఆశ్రయించి లంచం డబ్బులిస్తూ అతడిని పట్టించిన ఘటన శుక్రవారం చర్చనీయాంశమైంది. మర్రిగూడ మండల ఔట్‌సోర్స్ సర్వేయర్ ఎల్.రవి రూ.12వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడగా, జిల్లాలో ల్యాండ్ సర్వేయర్ల అడ్డగోలు ముడుపుల దందా మరోమారు చర్చనీయాంశమైంది.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి, నల్లగొండ)



సర్వేకు పైసా వసూల్

- భారీగా లంచాల డిమాండ్
- ఎనిమిది గుంటల భూమికి రూ.12వేల లంచం
- ఏసీబీకి చిక్కిన సర్వేయర్
- తాజా ఉదంతంతో వెలుగులోకి ముడుపుల ముచ్చట్లు
- అడ్డగోలుగా హద్దుల నిర్ధారణతో సమస్యలు
- క్షేత్రస్థాయిలో పలు వివాదాలకు కారణం

జిల్లాలో ఎక్కడికి వెళ్లినా, భూముల సర్వే చేయాలంటే భారీగా ముడుపులిచ్చుకోవాల్సిన పరిస్థితి కొనసాగుతోంది. ఉన్నతస్థాయి అధికారులు, కీలక ప్రజాప్రతినిధులు సూచించినా, క్షేత్రస్థాయిలో మాత్రం లంచం ఇస్తే తప్ప భూములు, స్థలాల సర్వే చేయని పరిస్థితి ఉంది. సర్వేయర్ల కొరత పేరుతో ఔట్‌సోర్స్, కాంట్రాక్ట్ పద్ధతిలో సర్వేయర్లను సర్వేలకు పంపిస్తున్నారని, దీంతో వాళ్లు బాధ్యతారాహితంగా ఎవరికి ముడుపులిస్తేవారికి అనుకూలంగా సరిహద్దులు ఏర్పాటు చేస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. తాజాగా, శుక్రవారం ఏసీబీకి చిక్కిన సర్వేయర్ సైతం అవుట్ సోర్స్ ఉద్యోగే కావడం గమనార్హం. అప్లికేషన్ సీనియార్టీ, రికార్డులు, నక్షాల ప్రకారం సర్వేకు ఎవరు దరఖాస్తు చేసుకున్నా ఉన్నది ఉన్నట్టు తేల్చాల్సిన సర్వేయర్లు ముడుపులిచ్చివారికి అనుకూలంగా రిపోర్టులిస్తున్న ఘటనలు జిల్లాలో పలుమార్లు వెలుగులోకి వచ్చాయి. ముడుపులిచ్చినవారికి అనుకూలంగా హద్దులు నిర్ణయించిన సందర్భాల్లో భూవివాదాలున్న వారిమధ్య ఘర్షణలు, కొట్లాటలతో పోలీసు కేసుల వరకు వెళ్లిన సంఘటనలూ ఉన్నాయి.

అడ్డగోలుగా సరిహద్దుల నిర్ధారణ

సర్వేయర్లకు ముడుపులిస్తే అనుకూలంగా సరిహద్దులు పెట్టేస్తుండడంతో ఘర్షణలు, గొడవలు జరగడంతో పాటు పరస్పరదాడులు, కేసులు నమోదవుతున్నాయి. సర్వే ఎవరు చేయించినా, దరఖాస్తు ఎవరు పెట్టుకున్నా ఆ భూమికి నాలుగు దిక్కుల హద్దుల్లో ఉన్నవారికి సైతం నోటీసులిచ్చి, వారి సమక్షంలోనే దరఖాస్తుదారుల భూమిని నిర్ధారించి హద్దులు నిర్ణయించాలి. టీపన్లు, నక్షాలు, రెవెన్యూ రికార్డులతో పాటు సర్వేనెంబర్లు సరిపోల్చుకొని, పక్కాగా ఈ సర్వే చేయాలి. ఈ నిబంధనలేవీ క్షేత్రస్థాయిలో అమలు చేయడం లేదని పలువురు వాపోతున్నారు. మిర్యాలగూడడివిజన్‌లో నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన ఓ గ్రామంలో భూయజమాని సర్వేకు దరఖాస్తు చేసుకోగా, అతడు సుమారు రూ.లక్షవరకు ముడుపులు తీసుకొని హద్దులు నిర్ధారించడంతో అది పెద్దవివాదంగా మారింది. ఒక్కోచోట పలు పర్యాయాలు దరఖాస్తు చేసుకున్నా సర్వే కురాని అధికారులు, ఉద్యోగులు ఇక్కడ మాత్రం సదరు భూయజమాని ఎన్నిసార్లు పిలిస్తే అన్ని పర్యాయాలు సర్వేకు వచ్చి దాయాది భూమి కొనుగోలుచేసిన వారిని ఆక్రమణకు పాల్పడ్డారంటూ నివేదికలు ఇస్తుండడంతో సిబ్బంది ముడుపుల బాగోతం వెలుగుచూసింది.

ముడుపులిస్తేనే సర్వేలు

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా భూముల సర్వే చేయాలంటే ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితి ఉంది. నిబంధనల ప్రకారం మీ-సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకొని, సీనియార్టీ ప్రకారం సర్వేకు రావాలని కోరితే, సిబ్బంది లేరని, డిప్యూటేషన్‌పై వేరే ప్రాంతంలో పనిచేస్తున్నామని తప్పించుకుంటున్నారు. నిబంధనల ప్రకారం సర్వేకు దరఖాస్తు చేసుకున్న 45 రోజుల్లో పని పూర్తిచేయాల్సి ఉండగా, వందలాది దరఖాస్తులు ఏడాది గడిచినా సర్వేకు నోచుకోలేదు. ముడుపులిస్తే మాత్రం ప్రైవేట్ సిబ్బంది సహా భూముల వద్ద వాలి సర్వేచేసి హద్దులు నిర్ధారిస్తున్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా, సాకులతో తప్పించుకోవడమే తప్ప సర్వే మాత్రం చేయడం లేదని పలువురు బాధితులు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. జిల్లాలో ఏడుగుంటల భూమికే రూ.12వేల లంచం తీసుకున్నారంటే లంచాల డిమాండ్ ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తోంది. ఆయకట్టు ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో అయితే సర్వే చేస్తే ఎకరాకు రూ.20వేల వరకు డిమాండ్ చేస్తున్నారని, మిగిలిన చోట్లా ఎకరాకు రూ.10వేలకు మించి ఇవ్వకపోతే సర్వే వ్యవహారం ముందుకు సాగనీయడం లేదని వాపోతున్నారు. నాలుగు ఎకరాలకు మించి సర్వే చేయాలంటే కనీసం రూ.50వేలు చెల్లించకతప్పడం లేదని బాధితులు తెలిపారు.

నార్కట్‌పల్లి మండలం నెమ్మానికి చెందిన ఓ పట్టాదారు ముడుపులివ్వకుండా తన భూమిని సర్వేచేయాలని

- మిగతా 7వ పేజీలో...

పీఏసీఎస్ పాలకవర్గాల


గడువు మరో ఆరు నెలలు పొడిగింపు



పాలకవర్గాల గడువు పొడిగించినందుకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలను సన్మానిస్తున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాల గడువు శుక్రవారంతో ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ గడువును మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 108 సహకార సంఘాలు ఉన్నాయి. పాలకవర్గాల గడువు ముగియడానికి ముందే రాష్ట్రంలోని అన్ని డీసీసీబీల చైర్మన్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. సొసైటీలు, సహకార బ్యాంకుల అభివృద్ధి కోసం మరికొంత కాలం పాటు పాలకవర్గాల గడువు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలను జూన్ వరకు వాయిదా వేసిన నేపథ్యంలో ఇప్పట్లో సహకార సంఘ ఎన్నికలు కూడా నిర్వహించే అవకాశాలు కూడా లేవు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల పాటు గడువు పెంచుతూ ఉత్తర్వులు జారీచేసింది. పాలకవర్గాల గడువు పెంచినందుకు డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, తుమ్మల నాగేశ్వర్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. పీఏసీఎస్‌ల పాలకవర్గం గడువు, డీసీసీబీల పాలకవర్గం పొడిగింపుతో బ్యాంకుల అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.

సన్నాలతో చిక్కులే



వాతావరణంలో మార్పులు పంటల సాగుపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు రాత్రి పూట చలి వాతావరణం ఉండటంతో సన్న రకాల వరి సాగు కష్టంగా మారింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సాగర్ ఆయకట్టులో సుమారు 6.5లక్షల ఎకరాల్లో వరి సాగు అవుతుండగా, 90శాతం మేర సన్నరకాలే ఉన్నాయి. ఈ రకాల పంట వేసిన దగ్గర నుంచి ఆశించిన స్థాయిలో ఎదుగుదల లేకపోగా, పంట ఎర్రగా మారుతోంది. పైగా అదును రాకముందే తల్లి కర్ర నుంచి కంకి బయటకు వస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో పంట ఎదుగుదల లోపించడంతో పాటు మిగతా కర్రల నుంచి కంకులు వచ్చే పరిస్థితి కనిపించక దిగుబడులపై ప్రభావం పడుతుందని రైతులు చెబుతున్నారు.

- (ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ వ్యవసాయం)

- అదునుకు ముందే కంకి
- ఎదుగుదల లేక ఎర్రగా మారిన పైరు
- పెరిగిన యూరియా వాడకం
- వాతావరణంలో మార్పులే కారణం
- శాస్త్రవేత్తల సలహాలు కరవు

యాసంగిలో కష్టమే

ఆయకట్టులో ఐదేళ్లుగా ప్రైవేట్ వరి సన్న రకాలను రైతులు అధికంగా సాగు చేస్తున్నారు. ఈ సన్నాలు ప్రధానంగా వానాకాలంలో మాత్రమే సాగుకు అనుకూలంగా ఉంటాయి. యాసంగిలో వాతావరణ పరిస్థితులను అవి తట్టుకోలేవని వ్యవసాయధికారులు చెబుతున్నారు. సన్న రకాలు చాలా సున్నితంగా ఉండటంతో అధిక ఉష్ణోగతలు, చలిని తట్టుకోలేవు. ప్రస్తుతం 36 డిగ్రీల ఉష్ణోగ్రత, రాత్రి పూట మంచుకురుస్తుండడంతో భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఉన్నాయి. నవంబరు-డిసెంబరు నెలల్లో నాట్లు వేసిన వరి పైర్లు తెగుళ్లబారిన పడుతున్నాయి. రైతులు సేంద్రీయ ఎరువులు వాడకుండా కేవలం భాస్వరం ఎరువులను విచ్చలవిడిగా వినియోగిస్తుండటంతో పిలకలు రాకుండానే ముందుగానే కంకులు వస్తున్నట్టు వ్యవసాయధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

తెగుళ్ల బెడద

సన్నాలు నాట్లు వేసిన దగ్గర నుంచి తెగుళ్ల వెంటాడుతున్నాయి. పంట ఎర్రగా మారడంతో పాటు మొగి పురుగు వ్యాప్తి అధికంగా ఉంది. ముందుగా వేసిన వరి నాట్లు వేసి రెండు నెలలు గడిచినా, కనీసం అడుగు కంటే మించి పెరగలేదు. రైతులు ఎకరానికి 4-5బస్తాలు యూరియా వేస్తున్నారు. అధిక నత్రజని వినియోగంతో పంటకు అగ్గి తెగులు వ్యాపిస్తుండటంతో వాటి నియంత్రణకు రైతులు మందులు పిచికారీ చేస్తున్నారు. పంటల సాగు ఆశాజనకంగా లేక రైతులు ఆందోళన చెందుతున్నారు.

సన్నాలు ఎందుకు?

సాధారణంగా యాసంగి సాగు అంటే గుర్తుకు వచ్చేది ఎంటీయు-1010 దొడ్డు రకం వరిమాత్రమే. ఈ రకం అధిక వేడిని తట్టుకుంటుంది. తెగుళ్ల బెడద ఉండదు

- మిగతా 6వ పేజీలో...



జాతరకు వేళాయే

- రేపటి నుంచి పెద్దగట్టు లింగమంతుల జాతర
- 15 లక్షలకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా
- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు

యాదవుల ఆరాధ్య దైవం లింగమంతులస్వామి పెద్ద(గొల్ల)గట్టు జాతర ఆదివారం ప్రారంభం కానుంది. సూర్యాపేట జిల్లా కేంద్ర సమీపంలోని లింగమంతుల స్వామి గుట్ట వద్ద ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జాతర కొనసాగనుంది. జాతరకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివచ్చి మొక్కు తీర్చుకోనున్నారు. దీంతో అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేయనుండగా, హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలను దారి మళ్లించనున్నారు.

•6లో..

ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి



ఇందిరమ్మ ఇంటి పథకంపై కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గత నెల 26న ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిర్మాణాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మేస్త్రీలకు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభమైన గ్రామాల్లో నిర్మాణాలకు విస్తీర్ణం, చెల్లింపులు, వినియోగించాల్సిన సాంకేతిక అంశాలను ఆమె వివరించారు. కొత్తగా నిర్మించిన ఇళ్లకు మాత్రమే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లింపులు ఉంటాయన్నారు. పాత ఇళ్లకు ఎలాంటి నిధులు ఇవ్వడం జరగదన్నారు. ఉన్న ఇంటికి కొనసాగింపుగా ఇల్లు నిర్మించినా, బిల్లులు చెల్లించేది లేదని స్పష్టం చేశారు. వివిధ దశల్లో చెల్లింపుల విధానాన్ని, ఆయా ఇంటి నిర్మాణంలో వాడాల్సిన సామగ్రి, ఇతర సాంకేతికతలను వివరించారు.

లబ్ధిదారుల జాబితాలను సిద్ధం చేయాలి

ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఆధారంగా అన్ని గ్రామాల్లో అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎంపీడీవోలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 20 నాటికి అన్ని గ్రామాలకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను రూపొందించాలన్నారు. పట్టణాలు, మండల కేంద్రాల్లో ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణం చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి, డీపీవో వెంకయ్య, డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, ఇన్‌చార్జి డీఆర్‌వో వై.అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారంలో కలెక్టర్ తనిఖీలు

(ఆంధ్రజ్యోతి, శాలిగౌరారం): మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకుల వసతి గృహాన్ని, ఎస్సీ హాస్టల్‌ను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు. తొలుత కస్తూర్బా వసతి గృహంలో వంటగది, డ్రైనేజీని పరిశీలించి అపరిశుభ్రంగా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి భోజనం, విద్యా సంబంధిత విషయాలు అడిగి తెలుసుకున్నారు. కోతుల బెడద ఉందని, ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరగా, తక్షణమే తన నిధుల ద్వారా సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. అనంతరం పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలించి వైద్య సేవలపై రోగులతో ఆరా తీశారు. ఆమె వెంట ఆర్డీవో అశోక్‌రెడ్డి, గృహనిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్, తహసీల్దార్ పి.యాదగిరి, ఎంపీడీవో బానోతు సుధాకర్, కేజీబీవి ఇన్‌చార్జి ఎస్‌వో నాగరాణి, తదితరులు ఉన్నారు.

నక్షా సర్వే కోసం ఏరియల్ సర్వే



ఏరియల్ సర్వేకు వెళ్తున్న మిర్యాలగూడ మునిసిపల్ అధికారులు

- మునిసిపల్ కార్యాలయంపై డీజీపీఎస్ యంత్రం ఏర్పాటు
- మునిసిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్

మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో నక్ష సర్వే కోసం హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించినట్టు మునిసిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ తెలిపారు. సర్వే ఆఫ్ ఇండియా ఏడీ ఫరీద, సర్వే డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అధికారులతో కలిసి హెలీకాప్టర్ ద్వారా ట్రయల్ వేశామన్నారు. సర్వే ఆఫ్ ఇండియా, మునిసిపాలిటీ, రెవెన్యూ తదితర శాఖల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన నేషన్ జియోస్పేషియల్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్ (నక్షా) సర్వేకు రాష్ట్రంలో మిర్యాలగూడతో కలిపి 10 పట్టణాలు పైలట్ ప్రాజెక్టుగా ఎంపికయ్యాయన్నారు. సర్వే టీమ్ పలు అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు డ్రోన్ల సాయంతో సర్వే చేపట్టడంపై శిక్షణ ఇచ్చారన్నారు. డ్రోన్లు సేకరించిన వివరాలను మునిసిపల్ కార్యాలయ భవనంపై ఏర్పాటు చేసిన డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్(డీజీపీఎస్) యంత్రం నిక్షిప్తం చేసుకుంటుందన్నారు. పట్టణ పరిధిలో పలు శాఖల సహకారంతో ఏర్పాటు చేసిన 14 బృందాలు పట్టణ శివారు ప్రాంతాల నుంచి 255 మీటర్ల బఫర్ జోన్ నిర్ణయించి సర్వే చేపడతాయన్నారు. ప్రైవేట్ సంస్థ భాగస్వామ్యంతో నక్షా సర్వే చేపడుతున్నట్లు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అధికారులు హరీష్, సోమయ్య, అంజయ్య, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దున్నే వాడికి భూమి..

గీసేవాడికి చెట్టు

- నేడు బొమ్మగాని ధర్మభిక్షం జయంతి



తెలంగాణ సాయుధ పోరాటమంటే గుర్తొచ్చే వారిలో ధర్మ భిక్షం ముందు వరుసలో ఉంటారు. అణగారిన, పేద బతుకుల మెతుకు కోసం ఆయన పడిన తపన అనిర్వచనీయం. గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలతో కొట్లాడి అనేక పథకాలను తీసుకొచ్చిన ఘనత ఆయన సొంతం. ఓవైపు రాజకీయ నేతగా చట్టసభల్లో కొట్లాడుతూనే, మరోవైపు పీడిత ప్రజల్ని చైతన్యవంతం చేస్తూ ఉద్యమాల బాట పట్టించారు. దున్నేవాడికి భూమి ఇవ్వాలని, గీసేవాడికి చెట్టు కావాలని నినదించిన ఆయన గీత కార్మికుల సంక్షేమానికి నాడు ఎన్టీఆర్‌తో మాట్లాడి మద్యపాన నిషేధ సమయంలో కల్లును మినహాయింపజేశారు. నేడు ఆయన జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం..

•7లో..

నీటి నాణ్యత లోపించకుండా చూడాలి



జిల్లా పరిషత్ పాఠశాలలో నీటి ట్యాంకును పరిశీలిస్తున్న రిష్మ

జిల్లా క్వాలిటీ కంట్రోల్ ఏఈఈ రిష్మ

మర్రిగూడ, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): నీటిలో నాణ్యత లోపించకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా క్వాలిటీ కంట్రోల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ రిష్మ అన్నారు. శుక్రవారం శివన్నగూడ గ్రామంలో మంచినీటి ఎద్దడి నివారణకు అధికారులు చేపట్టిన ఇంటింటి సర్వేలో ఆమె పాల్గొన్నారు. జిల్లా పరిషత్ పాఠశాల, గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ పాఠశాలలో ఉన్న నీటి ట్యాంకులను, కుళాయిలను పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి నిరంతరం నీటిని సరఫరా జరిగేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయ కలిగినప్పుడు బోర్ ద్వారా నీటిని అందించాలని సూచించారు. ఆమె వెంట మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, గ్రిడ్ ఏఈ వెంకటేష్, కార్యదర్శులు లక్ష్మి, నరేష్, తదితరులు ఉన్నారు.

రైతులకు సరిపడా యూరియా



శ్రీనివాసనగర్‌లో గోదాములో నిల్వచేసిన యూరియాను పరిశీలిస్తున్న శ్రవణ్‌కుమార్

జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రవణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీనివాస్‌నగర్‌లోని ఎన్‌డీసీఎంఎస్, కేకే ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని ఆయన తనిఖీచేశారు. జిల్లాలోని అన్ని పీఏసీఎస్‌లలో, ఎన్‌డీసీఎంఎస్‌లలో సరిపడా యూరియా నిల్వ ఉందన్నారు. సోమ, మంగళవారాల్లో రెండు ర్యాక్స్‌తోపాటు ఈ నెలలో మరో 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా రానుందన్నారు. వ్యవసాయాధికారుల సూచనల మేరకు రైతులు యూరియాను వాడుకోవాలన్నారు. అధికంగా యూరియా వినియోగిస్తే పంటపొలాల్లో చీడపీడలు అధికమై అగ్గి తెగులు, కాండంలో పురుగులు అధికంగా వచ్చి పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏవో సైదానాయక్, రైతులు శేఖర్‌రెడ్డి, హరిబాబు, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల రక్షణకు చర్యలేవీ?

దామరచర్ల, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): దామరచర్ల మండలంలోని యాదాద్రి థర్మల్ విద్యుత్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు బూడిద పడి ఆరుగురు కార్మికులు తీవ్రంగా గాయపడిన సంఘటనలో రక్షణ చర్యలపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. సరైన రక్షణ పరికరాలు లేకుండానే కార్మికులతో పనులు చేయించారని, దాని వల్ల ప్రమాదం సంభవించినట్లు తోటి కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అజాగ్రత్త కారణంగా కార్మికులు గాయాలపాలయ్యారని పలువురు పేర్కొంటున్నారు.

కరాటేతో ఆత్మస్థైర్యం పెంపు

చింతపల్లి, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): కరాటేతో శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటంతో పాటు క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం పెరుగుతుందని వెంకటేశ్వరనగర్ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కృష్ణవేణి అన్నారు. మండలంలోని వెంకటేశ్వరనగర్ లోని జడ్పీ హైస్కూల్ లో శుక్రవారం విద్యార్థులకు కరాటే మాస్టర్ సురేష్ ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరాటేతో నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి.అన్వర్, సుధీర్‌కుమార్, సౌజన్య, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మాలమహానాడు ఆధ్వర్యంలో

విద్యాసంస్థల బంద్

దేవరకొండ, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): దేవరకొండలో మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలును నిరసిస్తూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల తరగతుల బంద్ నిర్వహించినట్లు మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు బోయిని చంద్రమౌళి తెలిపారు. మాల మహానాడు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణకు ఆమోదాన్ని నిరసిస్తూ శుక్రవారం దేవరకొండ పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల బంద్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ మేరకు యాజమాన్యాలను కలిసి బంద్‌కు సహకరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి సహకరించినట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ప్రభుత్వం అమలు చేసే తీరును ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఏకుల సురేష్, ఏకుల రాజరావు, చంద్రమౌళి, సైదులు, భాస్కర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

మొల్కపట్నం వాసికి డాక్టరేట్

వేములపల్లి, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన బొమ్మగాని మోహన్‌బాబు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ప్రొఫెసర్ వై.జయప్రకాష్‌రావు పర్యవేక్షణలో మోహన్‌బాబు 'నావెల్ హెటిరోసైక్లిక్ రింగ్ పెండెంట్ యొక్క సంశ్లేషణ, జీవ సంబంధం అధ్యయనాలు' అనే అంశంపై పరిశోధనలు చేశారు. పరిశీలించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ సత్కరించింది. మోహన్‌బాబు చిన్నప్పటి నుంచి చదువులో ఉత్తమ ప్రతిభను కనబరిచేవాడు. గౌరవ డాక్టరేట్ పొందడంతో మోహన్‌బాబును కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు అభినందించారు.

పట్టించుకునేవారేరీ?



మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయం

- అపరిశుభ్రంగా కార్యాలయాల పరిసరాలు
- పట్టించుకోని అధికారులు

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పారిశుధ్యం లోపించింది. పల్లెల్లో పారిశుధ్యం పాటించాలని ఆదేశాలు జారీ చేసే కార్యాలయంలోనే పరిశుభ్రత కరువైంది. ఎంపీడీవో, ఎంపీపీ, రెండు ఉపాధి హామీ కార్యాలయాలు, స్త్రీనిధి సంక్షేమ భవనం, రెండు పంచాయతీరాజ్ కార్యాలయాలు, రైతువేదికతో పాటు ఒక విద్యాలయం ఉన్నాయి. ఈ కార్యాలయాల్లో ప్రజా అవసరాల నిమిత్తం నిత్యం ప్రజల రాకపోకలు సాగిస్తుంటారు. దీనికి తోడు అధికారులు నిత్యం తమ కార్యకలాపాలు సాగిస్తుంటారు. కానీ కార్యాలయానికి వచ్చి వెళ్లే ప్రాంతం పరిశుభ్రంగా ఉంచడంతో పరిసరాలను పరిశీలించడం లేదు. కార్యాలయాల ప్రాంగణంలో చెత్తాచెదారం పేరుకుపోయినా పట్టించుకునే వారే కరువయ్యారు. కార్యాలయాల పక్కన పారిశుధ్యం లోపించి పందుల సంచరిస్తున్నాయి. ఈ దుస్థితిని పట్టించుకునే అధికారులే కరువయ్యారు. ఈజీఎస్ ఏపీడీ కార్యాలయం సమీపంలోని ఉన్న గదులు నిరుపయోగంగా మారాయి. దీంతో చీకటి పడితే అసాంఘిక కార్యకలాపాలకు తెరలేపుతున్నారు. మద్యం సేవించడం, మలమూత్రాల విసర్జన, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ఓ వైపు సుందరమైన పార్క్ ఏర్పాటు చేసి ఆహ్లాద వాతావరణాన్ని నెలకొల్పగా మిగతా ప్రాంగణమంతా చెత్తకుప్పలతో అందవిహీనంగా మారింది. దీంతో సందర్శకులు, ప్రజలు అసహనానికి గురవుతున్నారు. గ్రామాల్లో చిన్నచిన్న సమస్యలపైనే ఆగ్రహం వ్యక్తం చేసే అధికారులకు తమ పక్కన పేరుకుపోయిన పారిశుధ్య సమస్యపై దృష్టి సారించపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



సమన్వయంతో సమస్యను పరిష్కరిస్తా



పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో కొనసాగుతున్న అన్ని శాఖల అధికారుల సమన్వయంతో సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తా. చెత్తా చెదారం తొలగించాలని మునిసిపాలిటీ వారికి పలుమార్లు సమాచారం అందించాం. పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో అసాంఘిక కార్యకలాపాలు, ఇతరత్రా సమస్యలు నా దృష్టికి రాలేదు. ముున్ముందు పరిషత్ కార్యాలయంలో ప్రజలకు అనుకూలంగా ఉండేలా తగిన ఏర్పాట్లు చేపట్టేందుకు కృషి చేస్తా.

- శేషగిరిశర్మ, ఎంపీడీవో, మిర్యాలగూడ



కార్యాలయానికి వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన పార్కు



కార్యాలయ ఆవరణలో పందుల సంచారం



రైతువేదిక వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారం

న్యాయవాదులకు రక్షణ

చట్టాన్ని ఏర్పాటు చేయాలి

దేవరకొండ, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): న్యాయవాదులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని దేవరకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల ఆంజనేయులు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయమూర్తిపై దాడికి నిరసిస్తూ శుక్రవారం దేవరకొండ మున్సిఫ్ కోర్టులో నల్లబ్యాడ్జీలతో విధులను బహిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడి చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు కర్నాటి సురేష్, శౌకత్‌అలీ, వనం జగదీశ్వర్, రవికుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ లీగల్: మిర్యాలగూడలో కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జ్యుడిషియల్ అధికారులు, న్యాయవాదులకు భద్రత కరువైందన్నారు. కార్యక్రమంలో ప్రధాన కా ర్యదర్శి సకినాల వేలాద్రి, ఉపాధ్యక్షుడు ఇబ్రహీం, పవన్‌కుమార్, కె.శ్రీనివాస్‌రెడ్డి, పెం టారెడ్డి, మస్తాన్, మోహన్, రాజ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

నాంపల్లి, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): గ్రామీణ యువత క్రీడల్లో రాణించి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుంభం కృష్ణారెడ్డి అన్నారు. నాంపల్లిలో గల రాధారుక్మిణి వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, వెంకటయ్య, రాజు పాల్గొన్నారు.

అమరుల త్యాగం మరువలేనిది



జవాన్లకు నివాళులర్పిస్తున్న ఎస్ఐ సతీష్‌రెడ్డి

హాలియా, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): పుల్వామా దాడిలో మృతి చెందిన అమరుల త్యాగం భారతదేశ ప్రజలు మరువలేనిదని ఎస్ఐ సతీష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని హాలియా పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం వీరజవాన్లను స్మరించుకుంటూ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై వీరజవాన్లకు నివాళులర్పించి మాట్లాడారు. దేశ చరిత్రలో ఇది ఒక చీకటి రోజని, సరిగ్గా ఐదేళ్ల ఏళ్ల క్రితం భారత భద్రతా బలగాలపై ఉగ్రవాదులు జరిపిన దాడుల్లో 40మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు అమరులయ్యారని గుర్తు చేశారు. అనంతరం ఒక నిమిషం మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి, డైరెక్టర్లు శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ గోపినాయర్, ప్రముఖులు వీరమళ్ల శ్రీనివాస్, పేలపూడి బాలకృష్ణ, రేపాల వెంకన్న, పీఈటీ రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఆధ్వర్యంలో హాలియాలోని గాంధీ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్ వీర జవాన్లకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రమావత్ నరేష్‌నాయక్, నేనావత్ అశోక్, రమావత్ రవినాయక్, ప్రదీప్, రాంబాబు, శివ, ముని, లావుడియా, రాజేష్, దేవేందర్, నిమ్మ ధీరావత్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

బంజారా ఉత్పత్తులు ఆదర్శనీయం

• విజయవాడ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శన




విజయవాడలో కలెక్టర్‌ను సన్మానిస్తున్న శీనునాయక్

దేవరకొండ, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): బంజారా మహిళల ఉత్పత్తులు ఆదర్శనీయమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా అన్నారు. గ్రామీణ భారత్ మహోత్సవ్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్ విజయవాడలో ఈ నెల 14 నుంచి 23 వరకు 10 రోజుల పాటు ఎగ్జిబిషన్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండలం మర్రిచెట్టుతండా బంజారా మహిళలు తయారు చేసిన వస్తువుల స్టాల్‌ను ఏర్పాటు చేశారు. బంజారా మహిళలు తయారు చేసిన గిరిజన దుస్తువులు, వస్తువులను ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ఈ స్టాల్‌ను ఆయన పరిశీలించి గిరిజనులను అభినందించారు. నాబార్డు సహకారంతో నిర్వహిస్తున్నట్లు మర్రిచెట్టుతండా మాజీ సర్పంచ్ నేనావత్ శీనునాయక్ తెలిపారు. ఎగ్జిబిషన్‌లో బంజారా హ్యాండీ క్రాఫ్ట్ స్టాల్‌ల పెట్టుబడికి అవకాశం కల్పించిన నాబార్డు డీఎం వినయ్‌కుమార్, ఏఆర్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ సీఈవో ఖాజాబైరత్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): సంత్ సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలని సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు స్కైలాబ్‌నాయక్, రవితేజ, చిట్టిబాబు నాయక్, దశరథనాయక్ కోరారు. శుక్రవారం ఈ మేరకు ఎఫ్‌సీఐ హమాలీ, రైల్వే హమాలీ, వేర్‌హౌజింగ్ హమాలీలను కలిసి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారాలు సంప్రదాయ దుస్తులు ధరించి కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సవ వేడుకలకు తరలిరావాలని కోరారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నుంచి ఎన్నెస్పీ క్యాంపులోని సేవాలాల్ భవనం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం భోగ్ బండారో కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. బంజారాలంతా ఉత్సవానికి తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో లింగానాయక్, సీతారాంనాయక్, లాలు నాయక్, బిచ్చనాయక్, భాగ్యనాయక్ పాల్గొన్నారు.

● చింతపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఏబీవీపీ జిల్లా నాయకుడు రవినాయక్ మాట్లాడుతూ బంజారాల కులదైవంగా పిలిచే సంత్ సేవాలాల్ జయంతిని నిర్వహించాలని అన్నారు. ఆయన సేవలను కొనియాడారు.



ఎఫ్‌సీఐ హమాలీలను కలిసి జయంతి ఉత్సవానికి ఆహ్వానిస్తున్న కమిటీ సభ్యులు

అంబేడ్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

● ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

చందంపేట, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. చందంపేట మండలకేంద్రంలో శుక్రవారం ఆయన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. అంబేడ్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారని, భారత రాజ్యాంగ రచనలో ఆయన సేవలు ఎనలేనివని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీశైలంయాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్యానాయక్, నాయకులు గోసుల అనంతగిరి, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు కొండ్రపల్లి నగేష్, మాతంగి హరికృష్ణ, యువకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

చింతపల్లి: ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి చిత్త శుద్ధితో పనిచేస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మండలంలోని వెంకటేశ్వరనగర్(మాల్)లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందజేస్తున్నామన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధి చూసి ఓర్వలేక ఆరోపణలు చేయడం తగదన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ కొండూరి భవానీపవన్‌కుమార్, మాజీ సర్పంచ్ అంగిరేకుల విజయగోవర్ధన్, నాయకులు అంగిరేకుల గోపాల్, పూరె లక్ష్మణ్, భాస్కర్, కృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : ఏఎస్పీ



పోటీలను ప్రారంభించి క్రీడాకులతో మాట్లాడుతున్న ఏఎస్పీ మౌనిక

దేవరకొండ, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని దేవరకొండ ఏఎస్పీ మౌనిక అన్నారు. దేవరకొండ బాలుర ఉన్నత పాఠశాలలో దేవరకొండ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. పోలీస్‌శాఖ మిషన్ పరివర్తన్ యు వతేజం పేరుతో యువతకు ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. అందుకు తమవంతు సహాయ, సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. పోటీల్లో మొదటి బహుమతి గుడిపల్లి మండలం టీం, రెండో బహుమతి దేవరకొండ టీం, మూడవ బహుమతి మల్లేపల్లి టీం గెలుపొందినట్లు ఆమె తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దేవరకొండ సీఐ నర్సింహులు, దేవరకొండ తహసీల్దార్ సంతోష్‌కిరణ్, మునిసిపల్ కమిషనర్ సుదర్శన్, ఎంఈవో మాత్యనాయక్, కొండమల్లేపల్లి, డిండి సీఐలు, దేవరకొండ, మల్లేపల్లి, గుడిపల్లి, చందంపేట, డిండి ఎస్ఐలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవు

● డీఎంహెచ్‌వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ హెచ్చరించారు. గుడిపల్లి మండలంలోని రైతు వేదికలో శుక్రవారం దేవరకొండ నియోజకవర్గంలోని పీహెచ్‌సీ డాక్టర్లు, సిబ్బందికి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ యన మాట్లాడారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. వందశాతం లక్ష్య సాధన దిశగా పనిచేయాలని సూచించారు. పీహెచ్‌సీ పరిధిలోని ఉప కేంద్రాల పనితీరు మెరుగుపరిచేందుకు మండల వైద్యాధికారి ఎప్పటికప్పుడు తనిఖీ నిర్వహించాలన్నారు. మాతా సంరక్షణ, మలేరియా, వ్యాధి నిరోధక టీకాలు, హెచ్ఐవీ వంటి వ్యాధులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. వచ్చేది ఎండాకాలం కార్యాచరణపై చర్చించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో కేశవ రవి, ప్రోగ్రాం ఆఫీసర్స్ అరుంధతి, కృష్ణకుమారి, పద్మ, కల్యాణ్ చక్రవర్తి, మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూరు శాతం ఓటు హక్కు వినియోగించుకోవాలి

నల్లగొండటౌన్, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): రేపటి పౌరులను తీర్చిదిద్ది సమాజానికి దిక్సూచిగా ఉన్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వంద శాతం ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో చరిత్ర సృష్టించాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చదువుకున్న వారు, మేధావులు ఎంత పని ఉన్నా తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకుని సాధారణ ఓటర్లకు మార్గదర్శకులుగా నిలవాలని ఆయన కోరారు. అభ్యర్థులు ఎవరూ నచ్చని పక్షంలో నోటాకు ఓటు వేయాలని సూచించారు. కానీ ఎట్టి పరిస్థితుల్లో ఓటును వృథా చేయవద్దని సూచించారు. ఎన్నికల చీఫ్ ఎలక్షన్ కమిషనర్ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీకి ఓటర్ చైతన్యంపై కార్యక్రమాలు నిర్వహించేందుకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు, పారదర్శకంగా ఎన్నికలు జరిగే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో ఎంజీయూ విశ్వవిద్యాలయం ఓఎస్డీ ప్రొఫెసర్ అంజిరెడ్డి, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తోకల సుధారాణి, బీఆర్ఏఓయూ రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ అంతటి శ్రీనివాస్, మాదగోని భిక్షపతిగౌడ్, సమాచార పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులు తాళ్ల నిరంజన్, రేఖ్యానాయక్, కట్ట శ్రీనివాస్, మెట్టు మధు, శ్రీకాంత్, మహేష్ పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాఠశాల సిబ్బంది

వేములపల్లి, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. సహచర విద్యార్థులకు పాఠాలను బోధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.రమేష్, ఉపాధ్యాయులు రమణారెడ్డి, ఉపేందర్, ప్రభాకర్‌రెడ్డి, వెంకటొరెడ్డి, ప్రభాకర్, సైదులు, శాంతకుమారి, యాదమ్మ, నాగశ్రీ, వాణిశ్రీ, నాగమణి, పద్మ, రమాదేవి, సుధాకర్, లలిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ



ప్రత్యేకాలంకరణలో ఎల్లమ్మ అమ్మవారు

కనగల్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): కనగల్ మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయానికి శుక్రవారం భక్తుల రద్దీ కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో మొక్కుబడి కల్యాణం నిర్వహించి చీరసారె ఒడిబియ్యం, బోననైవేద్యాలను సమర్పించారు. అంతకుముందు ఉదయం అమ్మవారికి అర్చకులు విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.

నేడు యువతేజం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

నల్లగొండ క్రైం, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఎన్‌జీ కళాశాల మైదానంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 8 గంటల వరకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే మండల, డివిజన్ స్థాయిలో యువతకు పోటీలు నిర్వహించి నగదు బహుమతులతో పాటు షీల్డ్‌లను అందజేశామని, జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు యువత, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఎంజీయూ తెలుగు, ప్రాచ్య భాషల పాఠ్య

ప్రణాళికా మండలి అధ్యక్షుడిగా యాదయ్య

నల్లగొండ, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): ఎంజీయూ తెలుగు, ప్రాచ్య భాషల పాఠ్య ప్రణాళిక మండలి అధ్యక్షుడిగా డాక్టర్ బెల్లి యాదయ్యను నియమిస్తూ ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ అల్తాఫ్ హుస్సేన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రముఖ కవి, రచయిత, అసోసియేట్ ప్రొఫెసర్, నకిరేకల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న డాక్టర్ బెల్లి యాదయ్యని నియమించి శుభాకాంక్షలు తెలిపారు.

ఇద్దయ్య మృతి బాధాకరం

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కున్‌రెడ్డి ఇద్దయ్య అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ఆ పార్టీ నాయకుడు ఎంఏ.సిరాజ్‌ఖాన్ అన్నారు. శుక్రవారం ఇద్దయ్య మృతదేహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దయ్య ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేశారని గుర్తు చేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, కైసర్‌ఖాన్, గంధం సురేష్, పెద్దిశెట్టి సుధాకర్, అందుగుల లింగయ్య, వస్కుల బక్కులయ్య, నజీర్, మౌలానా, బూడిద మల్లేష్, పెద్దిశెట్టి సత్యం, వెంకటయ్య ఉన్నారు.

నీటి ఎద్దడిని రాకుండా చర్యలు తీసుకోవాలి

కేతేపల్లి, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ఇప్పటి నుంచే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య అన్నారు. నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో సిబ్బంది హాజరు, వివిధ రకాల రికార్డులను పరిశీలించారు. స్థానికంగా చేపడుతున్న పారిశుధ్య పనులు, తాగునీటి సరఫరా తీరును తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి వివిధ రకాల పనుల వసూళ్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పన్నుల వసూళ్లు పెరగాలన్నారు. డిమాండ్ మేరకు కమర్షియల్, రెసిడెన్షియల్, ఆస్తి, ఇంటి పన్నుల వసూలుకు సిబ్బంది కృషి చేయాలని సూచించారు. పారిశుధ్య పనుల నిర్వహణ, తాగునీటి సరఫరా, పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సుభాన్, సిబ్బంది గీతాంజలి తదితరులు ఉన్నారు.